

దర్శించండి - తరించండి
స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారి దేవస్థానం
కాణిపాకం, ఐరాల (మం), చిత్తూరు జిల్లా.
సత్య ప్రమాణాలకు, ప్రత్యక్ష నిదర్శనం...
శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం శ్రీ స్వామి వారి
శాశ్వత అన్నదాన ట్రస్టులో భాగస్వామ్యం కండి. మీ విరాళాలను ఆన్‌లైన్‌లో కూడా పంపవచ్చు.
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కాణిపాకం బ్రాంచ్
A/c No. 30178925930, IFSC No. SBIN0010105
మరిన్ని వివరాలకు : 08573-281112, 281747



# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

Circulated Telangana & Andhra Pradesh States



CORPORATE COMMERCE
College for Practical Exposure
MEC / CEC
B.Com / BBA
Coming soon @ Ameerpet
Beside Sarathi Studios
www.corporatecommerce.in
CA. China Masthan T
94188 66666



| విజయవాడ | సంపుటి : 24 | సంచిక : 114 | ది.3-7-2025 | గురువారం | ఎడిటర్ : వీర్ల శ్రీరామ్ యాదవ్ | పేజీలు : 8 | వెల : రూ.1/- |
|---|---|---|---|---|---|---|---|
| VIJAYAWADA | Vol.No : 24 | Issue No : 114 | Date : 3-7-2025 | Thursday | Editor : Veerla Sree Ram Yadav. | Pages : 8 | Rs.1/- |


# పదో తరగతి ఉత్తీర్ణులైన ప్రతి విద్యార్థి ఇంటర్మీడియట్ పూర్తి చేయాలి

## విద్యా శాఖ సమీక్షలో ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి...

- 9-12 తరగతుల విధానంపై అధ్యయనం చేయండి...
- కేంద్ర ప్రాయోజిత పథకాల నిధులు సాధించాలి...
- యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్స్ ప్రగతిపై నివేదిక సమర్పించాలి..



**హైదరాబాద్,జూలై 2 (వార్తాప్రభ) :** పదో తరగతిలో ఉత్తీర్ణులైన ప్రతి ఒక్క విద్యార్థి తప్పనిసరిగా ఇంటర్మీడియట్ పూర్తి చేసేలా చూడాలని ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. పదో తరగతిలో పెద్ద సంఖ్యలో ఉత్తీర్ణత కనిపిస్తోందని... ఇంటర్మీడియట్ పూర్తయ్యే సరికి ఆ సంఖ్య గణనీయంగా తగ్గిపోవడానికి గల సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. విద్యా శాఖపై ఐసీసీసీలో ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి మంగళవారం సమీక్ష నిర్వహించారు. విద్యార్థి జీవితంలో ఇంటర్మీడియట్ దశ కీలకమైనందున.. ఆ దశలో విద్యార్థికి సరైన మార్గదర్శకత్వం లభించాల్సిన అవసరం ఉందని సీఎం అభిప్రాయపడ్డారు. ఇతర రాష్ట్రాల్లో 9వ తరగతి నుంచి 12వ తరగతి వరకు ఉంటుందని.. అక్కడ డ్రాపౌట్స్ సంఖ్య తక్కువగా ఉందని అధికారులు సీఎంకు తెలియజేశారు. ఇంటర్మీడియట్ వేరుగా.. 12వ తరగతి వరకు పాఠశాలలు ఉన్న రాష్ట్రాల్లో అధికారులు అధ్యయనం చేసి ఈ విధానంపై సమగ్ర నివేదిక సమర్పించాలని ఆదేశించారు. ఈ విషయంలో విద్యా కమిషన్, ఆ విభాగంలో పని చేసే ఎన్జీవోలు, పౌర సమాజం సూచనలు, సలహాలను పరిగణనలోకి తీసుకోవాలని సీఎం సూచించారు. ఇంటర్మీడియట్ విద్య మెరుగుకు అన్ని దశల్లో చర్చించి శాసనసభలోనూ చర్చకు పెడతామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ఇంటర్మీడియట్‌లో విద్యార్థుల చేరికతో పాటు వారి హాజరుపైనా దృష్టిపెట్టాలన్నారు. యంగ్ ఇండియా రెసిడెన్షియల్స్ స్కూళ్ల నమూనాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిశీలించారు. ప్రతి పాఠశాల ఆవరణలో భారీ జాతీయ జెండా ఏర్పాటు చేయాలని సీఎం సూచించారు. పాఠశాలల నిర్మాణం ప్రక్రియను వేగవంతం చేయాలని , నిర్మాణాల ప్రగతిపై ప్రతి వారం తనకు నివేదిక సమర్పించాలని సీఎం అధికారులను ఆదేశించారు. ప్రతి నియోజకవర్గంలో బాలురకు ఒకటి, బాలికలకు ఒకటి యంగ్ ఇండియా రెసిడెన్షియల్స్ స్కూళ్ల నిర్మాణాలను చేపడతామన్నారు. ఇప్పటికే ఒక్కో పాఠశాలకు సంబంధించి స్థల సేకరణ పూర్తయినందున, రెండో పాఠశాలకు సంబంధించిన స్థల గుర్తింపు, సేకరణ ప్రక్రియపై దృష్టి సారించాలని సీఎం ఆదేశించారు. వీరనారి చాకలి ఐలమ్మ మహిళా విశ్వ విద్యాలయం నిర్మాణ నమూనాను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిశీలించారు. పలు మార్పులను సూచించారు. సాధ్యమైనంత త్వరగా టెండర్ల ప్రక్రియను పూర్తి చేయాలని సీఎం ఆదేశించారు. సమీక్షలో ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు కేశవరావు, ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి, విద్యా శాఖ కార్యదర్శి యోగితా రాణా, ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ బాలకిష్టారెడ్డి, సాంకేతిక విద్యా శాఖ కమిషనర్ శ్రీదేవసేన, విద్యా శాఖ ప్రత్యేక కార్యదర్శి హరిత, జేఎన్టీయూ రిజిస్ట్రార్ వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# కుటుంబానికి పెద్దకొడుకులా సేవ చేస్తున్నా..

## కుప్పం ప్రజా వేదికలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

- సంక్షేమం డబుల్ అందిస్తున్నాం
- నేరాలు చేస్తారు... నాపై నెపం నెడతారు
- ఇప్పుడున్నది 2014 సీఎం కాదు... 1995 సీఎం
- ఏడాదిలో కుప్పానికి హంద్రీ-నీవా నీళ్లు
- కుప్పంలో విమానాశ్రయం ఏర్పాటు దిశగా అడుగులు
- నియోజకవర్గంలో ఆలయాల అభివృద్ధికి రూ.50 కోట్లు
- కుప్పం అభివృద్ధికి బ్రహ్మాండమైన ప్రణాళిక
- అభివృద్ధికి, సంక్షేమానికి సైకిలే బెస్ట్





**కుప్పం,జూలై 2 (వార్తాప్రభ) :** విధ్వంసమైన రాష్ట్రాన్ని వికాసం వైపు అడుగులు వేయిస్తూ.. సంక్షేమం అభివృద్ధి చేపడుతున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చెప్పారు. రాష్ట్రంలో ప్రతి ఒక్కరికీ అభివృద్ధి, సంక్షేమ ఫలాలు అందేలా కృషి చేస్తూ.. ప్రతి కుటుంబానికి పెద్ద కొడుకుగా పని చేస్తున్నానని ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పారు. రెండు రోజుల కుప్పం పర్యటనలో భాగంగా సీఎం చంద్రబాబు వివిధ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. రూ.1292.74 కోట్ల విలువైన అభివృద్ధి, సంక్షేమ, ప్రత్యేక పథకాల ప్రారంభోత్సవ, శంకుస్థాపన కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అలాగే కుప్పంలో రూ.1271.65 కోట్ల పెట్టుబడులు పెట్టే వివిధ కంపెనీలతో ప్రభుత్వం ఒప్పందాలు కుదుర్చుకుంది. ఈ సందర్భంగా కుప్పం నియోజకవర్గం శాంతిపురం మండలం, తుంసీ ఏపీ మోడల్ స్కూల్ వద్ద ఏర్పాటు చేసిన ప్రజా వేదిక సభలో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. కుప్పం ప్రజలతోనూ.. అలాగే వివిధ పథకాల లబ్దిదారులను ఉద్దేశించి చంద్రబాబు ప్రసంగించారు. ఈ సందర్భంగా కుప్పం అభివృద్ధి ప్రణాళికలను వివరించడంతోపాటు... రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చెప్పారు. ఇదే సందర్భంలో అభివృద్ధికి ఆటంకం కలిగిస్తూ... రాజకీయాలను నేరమయం చేసే కొన్ని పార్టీల కుట్రలను సీఎం వివరించారు.

**కుప్పంలోని చివరి ఎకరానికీ హంద్రీ-నీవా నీళ్లు..** కుప్పం అభివృద్ధికి బ్రహ్మాండమైన ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్టు ముఖ్యమంత్రి చంద్రబాబు వివరించారు. నియోజకవర్గాన్ని సర్వతోముఖాభివృద్ధి సాధించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నట్టు సీఎం వెల్లడించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. "సుపరిపాలనలో తొలి అడుగులో భాగంగా మీ ముందుకు వచ్చా. దేశంలోనే ఆదర్శ నియోజకవర్గంగా కుప్పాన్ని తయారు చేస్తాం. రూ.3,890 కోట్ల వ్యయం చేసి హంద్రీనీవా పనులు పూర్తి చేస్తున్నాం. కుప్పంలో ఇప్పటికే హంద్రీ-నీవా కాల్వల లైనింగ్ పనులు జరుగుతున్నాయి. కుప్పం నియోజకవంగంలో రూ.42.07 కోట్లతో 30.14 కిలో మీటర్ల మేర హెచ్ఎన్ఎస్ఎస్ కాల్వ పనులు పూర్తయ్యాయి. కుప్పంలో చివరి ఆయకట్టు వరకూ నీళ్లు తీసుకువస్తాం. ఈ ఏడాదిలోనే కుప్పం నియోజకవర్గానికి హంద్రీనీవా నీళ్లు పారిస్తాం. అభివృద్ధి చేసే వారికి మాత్రమే సంక్షేమం గురించి మాట్లాడే హక్కు ఉంటుంది. అప్పు చేసి సంక్షేమం చేస్తామనటం ఏం పరిపాలన..? అప్పు తెచ్చి అభివృద్ధి చేసి వచ్చిన ఆదాయాన్ని సంక్షేమానికి ఖర్చు చేయటమే నిజమైన ఆర్థిక వ్యవస్థ. గత ఏడాదిగా రాష్ట్రంలో ఈ విధానాన్నే అవలంబిస్తున్నాం. ప్రజలంతా ఆశీర్వదించబట్టే ఏడాదిగా సుపరిపాలనను రాష్ట్రంలో అందిస్తున్నాం. కుప్పంలో రూ.1292 కోట్ల రూపాయల విలువైన అభివృద్ధి పనుల్ని చేస్తున్నాం. ఇప్పటికే రూ.125 కోట్ల విలువైన పనులు కూడా పూర్తి అయ్యాయి. రాష్ట్రంలో గుంతలు లేని రహదారులే లక్ష్యంగా పనిచేసాం. గతంలో మహిళలు కట్టెల పొయ్యిపై వంట చేయకూడదని దీపం పథకం అమలు చేశాం. నాడు దీపంతో గ్యాస్ కనెక్షన్లు ఇచ్చాం.. నేడు దీపం-2.0తో ఉచిత సిలెండర్లు ఇస్తున్నాం. స్వర్ణ కుప్పం ప్రాజెక్టులో భాగంగా రహదారులను సీసీ, బీటీ రోడ్లుగా మారుస్తున్నాం. కుప్పం నియోజకవర్గంలో ప్రతీ ఇంటిలోనూ వంటగ్యాస్ ఉంది." అని చంద్రబాబు వెల్లడించారు.

**బ్రాండ్ కుప్పం..** "గతంలో బ్రాండ్ కుప్పం అనేది లేదు. ఇప్పుడు బ్రాండ్ కుప్పం పేరుతో ప్రమోట్ చేస్తాం. ఈ బ్రాండును మార్కెట్టులో ఎస్టాబ్లిష్ చేస్తాం. కుప్పంలో తయారు చేసే ఉత్పత్తులకు మార్కెటింగ్ కల్పిస్తాం. కుప్పంలో ఎయిర్ పోర్టు రాబోతోంది. రూ.850 కోట్లను కుప్పం విమానాశ్రయానికి ఖర్చు చేయబోతున్నాం. విమానాశ్రయానికి భూములివ్వొద్దని కొందరు రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తారు. ఎయిర్ పోర్టుకు భూమి ఇచ్చిన వారికి మెరుగైన ప్యాకేజీ ఇస్తాం. అమరావతి రాజధానికి భూములిచ్చారు.. రాజధాని రైతులకూ ప్యాకేజీ ఇచ్చాం. కుప్పంలో ప్రతి ఇంటిపైనా సోలార్ ప్యానెల్ ఉండాలి. ప్రతి ఒక్కరూ సోలార్ ప్యానెల్ పెట్టుకునేంత వరకు నేను మీ వెంట పడతాను. ఇళ్లపై రూఫ్ టాప్ ఏర్పాటు ద్వారా మనమే సొంతగా విద్యుత్ తయారు చేసుకోవచ్చు. ఎస్సీ, ఎస్టీలకు ఉచితంగానే పీఎం సూర్యఘర్ పథకం కింద సోలార్ రూఫ్ టాప్ ఏర్పాటు చేస్తున్నాం. బీసీలకు రాయితీ కింద సోలార్ రూఫ్ టాప్ ఏర్పాటు చేస్తాం. సూర్యఘర్ పథకాన్ని పూర్తిగా వినియుగించుకుంటే కరెంటు కోతల పరిస్థితి ఉండదు.. కరెంటు ఛార్జీలు కట్టే పరిస్థితి ఉండదు. కుప్పంలో ఏసీల అవసరం ఉండదు కానీ.. అవసరమైతే ఏసీలకు సోలార్ విద్యుత్ పెట్టుకోవచ్చు. ఇళ్లకే కాదు వ్యవసాయానికి సోలార్ విద్యుత్ వినియోగించుకోవాలి. వ్యవసాయ మోటార్లకు సోలార్ ప్యానెళ్లు బిగించుకోవచ్చు.. కేంద్ర ప్రభుత్వ పథకం కింద మోటార్లకు సోలార్ ప్యానెళు బిగిస్తాం. కుప్పం రైల్వే స్టేషన్ ఆధునీకరిస్తాం, చెన్నైకి, బెంగళూరుకు వెళ్లే వారికి మరింత సౌకర్యంగా ఉంటుంది. పలమనేరు నుంచి కృష్ణగిరి రహదారికి 4 లేన్ల రహదారి వేస్తున్నాం. కుప్పం నుంచి హొసూర్ వరకూ మరో సమాంతర రహదారి నిర్మిస్తాం. కృష్ణగిరి, బెంగళూరు, కోలార్, చెన్నైల మధ్య కుప్పం కేంద్రంగా మారుతుంది. బ్రహ్మాండమైన అభివృద్ధి కుప్పంలో జరగబోతోంది.

# జాతీయ పోటీలతో ఐక్యత, దేశభక్తి

- సీఎం రేవంత్ ప్రోత్సాహంతోనే పలు జాతీయ అంతర్జాతీయ పోటీలు
- క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి
- 24వ జూనియర్ జాతీయ వుషు పోటీలను ప్రారంభించిన క్రీడా మంత్రి


**మహారాజశ్రీ 2వ అదనపు సీనియర్ సివిల్ జడ్జి గారి కోర్టు, విజయవాడ**

ఐ.పి.నెం. 8/2024

తమ్మిన రాజేష్

-----పిటిషనరు

వర్సెస్

1. మేడం వెంకట చంద్రశేఖర్ 9-61/14, డ్రెయిన్ స్ట్రీటు, ఇస్లాంపేట, విజయవాడ -1
-----5వ రెస్పాండెంటు
2. పిళ్ళా శ్రీనివాస్, 9-66-9, అల్లాడి వారి స్ట్రీటు కొత్తపేట, విజయవాడ - 1
-----8వ రెస్పాండెంటు
3. దయాలం గుణశేఖర్ బాబు 9-11, బ్రాహ్మిన్ స్ట్రీటు దగ్గర, పోస్టాఫీసు, వేముల వారి స్ట్రీటు, విజయవాడ-1
-----10వ రెస్పాండెంటు

పై నెంబరు పిటిషన్ ను పిటిషనరు గారు తనను ఇన్సాల్వెంటుగా డిక్లేర్ చేయమని కోరుతూ పిటిషన్ను దాఖలు చేయగా రెస్పాండెంట్లు 5, 8, 10 లకు నోటీసు నిమిత్తం వాయిదా తే.8-7-2025కి శ్రీ కోర్టు వేసియున్నారు. కావున వారికి యేదైనా అభ్యంతరమున్నచో సదరు తేదీనాడు ఉదయం గం.10.30 ని.లకు శ్రీ కోర్టువారి ఎదుట స్వయముగా గాని, లాయరు గారి ద్వారా గాని హాజరై తెలుపుకొనగలరు. లేనిచో వారిని ఎక్స్ పార్టీ చేసి, పిటిషనర్ వాదనలు విని తీర్పు యివ్వవచ్చునని తెలియజేయడమైనది.

**వేముల హజరత్తయ్య గుప్తా**
**పిటిషనరు న్యాయవాది**
**స్వామివీధి, గాంధీనగర్, విజయవాడ - 3.**
**సెల్ : 98481 22167**





**హైదరాబాద్, జూలై 2 (వార్తాప్రభ) :** సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న క్రీడా ప్రాధాన్యత వల్లనే పలు జాతీయ అంతర్జాతీయ పోటీలకు హైదరాబాద్ వేదికగా మారుతోందని రాష్ట్ర క్రీడలు యువజన అభివృద్ధి శాఖ మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. ఈరోజు గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో 24వ జూనియర్ ఉష నేషనల్ ఛాంపియన్షిప్ ను ఆయన స్పోర్ట్స్ అథారిటీ ఛైర్మన్ శివసేనారెడ్డి తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, క్రీడా పోటీల నిర్వహణ ద్వారా క్రీడాకారుల ఉత్సాహం నెలకొల్పడానికి రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు సత్ఫలితాలు ఇస్తుందని అన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి క్రీడారంగంలో పలు విప్లవాత్మకమైన మార్పులు సంభవిస్తున్నాయని అన్నారు. దేశంలోనే ఆదర్శవంతమైన క్రీడా పాలసీని ప్రకటించి, క్రీడా వ్యవస్థను ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. జాతీయస్థాయి క్రీడా పోటీల వల్ల క్రీడాకారుల్లో ఐక్యత, జాతీయ భావం ఏర్పడతాయని , క్రీడల వల్ల సమగ్రత, సోదరభావము పెంపొందుతాయని ఆయన అభిప్రాయపడ్డారు. క్రీడాకారులకు, క్రీడా శిక్షకులకు ప్రోత్సాహం ఇస్తూ క్రీడా పోటీల నిర్వహణకు ప్రాధాన్యత ఇస్తామని ఆయన అన్నారు. స్పోర్ట్స్ అథారిటీ ఛైర్మన్ శివసేనారెడ్డి మాట్లాడుతూ, హైదరాబాద్ వేదికగా జాతీయ అంతర్జాతీయ పోటీలు నిర్వహించడానికి ముందుకు వచ్చే క్రీడా సంఘాలకు తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ తరపున సహకారం అందజేస్తామని తెలిపారు. రానున్న రోజుల్లో సీఎం రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో మరిన్ని క్రీడ అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో వుషు ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ప్రతినిధులు రోహెల్ ఆజాద్ ముఖాసి శంభు సెట్ శివం దూబే తెలంగాణ వుషు అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు ఎస్సార్ ప్రేమ్ రాజ్, ఓమర్ వెంకటేశ్వర్ రెడ్డి స్పోర్ట్స్ అథారిటీ డిప్యూటీ డైరెక్టర్ చంద్రారెడ్డి స్టేడియం అడ్మినిస్ట్రేటర్ కన్నం మధు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# కూటమి ప్రభుత్వానికి ఏడాది

- తొలి అడుగుతో అభివృద్ధిపై ఇంటింటా ప్రచారం
- అవినీతికి బ్రాండ్ అంబాసిడర్ జగన్
- తెదేపా రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్



**అమరావతి,జూలై 2 (వార్తాప్రభ) :** రాష్ట్రములో కూటమి ప్రభుత్వం రాకతో రాష్ట్రం ప్రగతి బాటతో పయనిస్తుందని ఏడాది కూటమి పాలనలో కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరించేందుకే తొలి అడుగు కార్యక్రమాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టి నాయకులను ఇంటింటా ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించారని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్ తెలిపారు. అమరావతిలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏడాదిలో చేసిన అభివృద్ధి మంచి పనులను ప్రజలకు నాయకులు వివరిస్తున్నారని ఆయన తెలిపారు. రాష్ట్ర భవిష్యత్తు కోసమే ప్రతి ఇంటికి ప్రగతికి, సంక్షేమం అందించడమే తమ ప్రభుత్వ లక్షమన్నారు. గత ఐదేళ్లు వైసిపి పాలన నుంచి ప్రజా తిరుగుబాటుతో కూటమి ప్రభుత్వం ఏర్పడిందని అరాచక పాలనకు, అవినీతికి బ్రాండ్ అంబాసిడర్ జగన్ అని ఆయన విమర్శించారు. రాష్ట్రంలో ప్రతి బిడ్డ చదువుకోవాలని ఆశయంతో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తల్లికి వందనం పథకం కింద 15 వేల చొప్పున ఆర్థిక సాయం అందించామని ఆయన తెలిపారు. అందరికీ విద్య అనే లక్ష్యంతో ఈకార్యక్రమాన్ని జూన్ 12వ తేదీన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు లాంచనంగా ప్రారంభించి అక్కా, చెల్లెమ్మల ఖాతాల్లో 15 వేలు చొప్పున ఆర్థిక సాయం అందించమన్నారు. తల్లికి వందనం క్రింద ప్రతి బిడ్డ చదువుకోవాలని రాష్ట్రవ్యాప్తంగా 67 లక్షల 27 వేల 164 మంది ఆడబిడ్డలకు ఈ పథకాన్ని అందించామని ఆయన తెలిపారు. దీపం పథకం కింద కట్టెల పొయ్యి కష్టాల నుంచి ఆడపడుచులను ఆదుకోవాలని సదుద్దేశ్యంతో రాష్ట్ర ముఖ్యమంత్రి దీపం పథకాన్ని ప్రవేశపెట్టారని ఆయన తెలిపారు. ప్రతి ఏటా 3 గ్యాస్ సిలిండర్లను సరఫరా చేస్తున్నామని అక్క చెల్లెమ్మల ఖాతాలో ఆ నిధులను జమ చేస్తున్నామని ఆయన తెలిపారు. సూపర్ సిక్స్ హామీల్లో ప్రధానమైన ఉచిత బస్సు ప్రయాణం ఇది ఆగస్టు 15 నుండి అమలులోకి వస్తుందని ఆయన తెలిపారు. పురుషులతో పాటు మహిళలకు కూడా అవకాశాలు కల్పించడమే ఉచిత ప్రయాణ పథకం ముఖ్య ఉద్దేశమని ఆయన తెలిపారు. రాష్ట్రములో పేదల ఆకలి తీర్చే మహా సంకల్పంతో అన్నా క్యాంటీన్ లద్వారా అనార్దుల ఆకలి తీర్చడమే మహాదావకాశంగా భావించిన రాష్ట్ర ముఖ్యమంత్రి రాష్ట్రవ్యాప్తంగా 2004 అన్న క్యాంటీన్లో ఏర్పాటుచేసి ఐదు రూపాయలకు పేదలకు తక్కువ ధరకు శుభ్రమైన భోజనాన్ని అందించటమే చంద్రబాబు సంకల్పమని ఆయన తెలిపారు. కష్టపడి పనిచేసే ప్రతి కార్మికుడు ఆరోగ్యంగా ఉండాలని సమయానికి ఆహారం తీసుకోవాలని ఈ అన్నా క్యాంటీన్ చంద్రబాబు నాయుడు ఏర్పాటు చేశారని ఆయన తెలిపారు. 2004 అన్న క్యాంటీన్లు అయ్యే ఖర్చు రోజుకు రెండు కోట్ల 25 లక్షలు మంది అన్నా క్యాంటీన్లో భోజనం చేస్తున్నారని ఆయన తెలిపారు. దేశానికి ఆహారం పెట్టే అన్నదాతను గౌరవించుకోవడం మన కనీస ధర్మమని సమాజానికి వెన్నుముకగా నిలిచే రైతన్నకు వెన్ను వెన్నుగా నిలవాలన్నది రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రన్న ఆశయమని ఆయన తెలిపారు. అందుకే రాష్ట్రప్రభువు ఉన్న ప్రతి రైతు సోదరుడికి ఖరీఫ్ రబ్బి సీజన్లో ఆర్థికంగా అండదండగా నిలవాలని అన్నదాత సుఖీభవ పథకాన్ని చంద్రన్న శ్రీకారం చుట్టారని ఆయన తెలిపారు. ఈ పథకం క్రింద ప్రతి రైతుకు 20వేల రూపాయలు చొప్పున ఆర్థిక సాయం చేయనున్నట్టు పాతర్ల రమేష్ తెలిపారు.

# గట్టి పిండమే.. ఈ బుడతడు

- కన్నతల్లి హృదయం పాషాణమైనా...
- అర్ధరాత్రి రోడ్డు పాలైనా.. ఎలుకల కొరికి తింటున్నా....
- స్థానికులు మానవత్వం వూపిరి పోసింది



**విజయవాడ పశ్చిమ,జూలై 2 (వార్తాప్రభ) :** భూమ్మీద నూకలుంటే కన్నతల్లి పాషాణమైన హృదయం వద్దు వద్దని కన్నవెంటనే రోడ్డుపై పారేసినా.. ఎలుకలు కొరుక్కు తిన్నా గానీ పురిటి వాసన వదలని పసిబిడ్డ స్థానికుల మానవత్వంతో వూపిరి పోసుకున్న వైనమిది. కొత్తపేట సి ఐ ఎస్ చిన కొండలరావు కథనం ప్రకారం కొత్తపేట, శ్రీనివాస మహల్ వెనుక రాయన చిట్టి బాబు వీధి లో చింతాడ రాము ఇంటి వద్ద దగ్గరలోని D.No. 9-32-13 ఇంటి ముందర ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు అప్పుడే పుట్టిన మగ శిశువును వదిలేసి వెళ్ళిపోయారు. అర్థరాత్రి సుమారు 3:00 గంటలకు శిశువు ఆరుపులు వినిపించటంతో సమీపంలో నివాసం ఉంటున్న సగురు పిళ్ళ. సోమరాజు కుటుంబ సభ్యులు బయటకు వచ్చి చూసేసరికి బొడ్డు తాడు కూడా కోయకుండా ఉన్న ఒక మగ శిశువు ఉన్నట్లు, అయితే అతని కాలి బొటన వేలిని ఒక ఎలుక కొరుకుతుండగా సదరు మగ శిశువు బిగ్గరగా ఏడుస్తున్నాడు, అతని చుట్టూ రక్తం కారుతున్నట్లు, చూసినారని, వెంటనే సోమరాజు కుటుంబ సభ్యులు ఎలుకను తోలి, మగ శిశువును సంరక్షించి చుట్టుపక్కల వారి సహాయంతో మగశిశువును పాత ప్రభుత్వ ఆసుపత్రిలో జాయిన్ చేశారు. ఈ సంఘటన పై సంఘటన స్థలానికి దగ్గర లోని అంగన్ వాడి టీచర్ బోగిరెడ్డి రామలక్ష్మి పిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు. కాగా ఈ సంఘటన లో ఆ పసికూన బతికాడు. ఐతే అవాంఛిత గర్భం దాల్చిన అవివాహిత యువతి, ఆమె కుటుంబ సభ్యులు ఈ ఘాతుకానికి పాల్పడ్డారనే అనుమానం స్థానికులు వ్యక్తి చేస్తున్నారు. కాదనుకున్న పసిబిడ్డే వూపిరి పోసుకోవడం బుడతడు గట్టి పిండమే... అనాల్సిందే..... ఐతే ఎక్కడో పురుడు పోసుకుని ఇక్కడ పారేశారా.. లేదా అదే ప్రాంతంలో అభినవ కుంతి ఈ ఘాతుకానికి పాల్పడిందో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# మెరుగైన సేవలను అందించడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం

- పునర్నిర్మాణ యుగం ప్రారంభమైంది
- ప్రతి కుటుంబానికి గౌరవప్రదమైన జీవన స్థితిని కల్పించేందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది
- తెదేపా నేత మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వర రావు



**నందిగామ,జూలై 2 (వార్తాప్రభ) :** "సుపరిపాలనలో తొలి అడుగు" కార్యక్రమంలో భాగంగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వర రావు పాల్గొన్నారు.బుధవారం నందిగామలో పార్టీ శ్రేణులతో కలిసి సుపరిపాలనలో తొలి అడుగు కరపత్రాలను ఉమా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా దేవినేని ఉమామహేశ్వర రావు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ప్రజల సంక్షేమం కోసం, ముఖ్యంగా రైతులు, మహిళలు, యువత మరియు వెనుకబడిన వర్గాల అభ్యున్నతి కోసం నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు. "సుపరిపాలనలో తొలి అడుగు" కార్యక్రమం ద్వారా ప్రజలకు మెరుగైన సేవలను అందించడంతో పాటు, పాలనలో జవాబుదారీతనం, పారదర్శకతను నిర్ధారించడమే కూటమి లక్ష్యం," అని ఆయన అన్నారు.కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సూపర్ సిక్స్ పథకాలపై ప్రతి ఇంటిలోకి వెళ్లి గడపగడపకూ చంద్రబాబు నాయుడు సంకల్పాన్ని చాటిచెప్పాలనీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. గత ఐదేళ్లలో వైసీపీ హయాంలో జరిగిన నష్టంతో పాటు ఏడాది కాలంలోనూ ప్రజలుమెచ్చిన పాలన అందించామని గణాంకాలతో అందించాలని వివరించారు.అత్యధిక కుటుంబాలకు మేలు చేకూర్చేలా తల్లికి వందనం కింద గతంలో ఒక్కరికే రూ.15 వేలు చెల్లిస్తే, ఇప్పుడు ఇద్దరికి మించి పిల్లలున్న వారందరికి రూ.30 నుంచి 60వేల వరకు తల్లి ఖాతాలో జమ చేసిన విషయానికి ప్రాధాన్యత వివరించాలన్నారు. పట్టణప్రాంతాల్లో చెత్తపన్ను రద్దు చేయడం, పేదల కోసం అన్నక్యాంటీన్లను ప్రారంభిం చడం, నెలవారీ పింఛన్‌ను రూ.నాలుగు వేలకు పెంచడం, ఉపాధ్యాయులను ఇబ్బంది పెట్టే జీవో 117 రద్దు, ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం, మెగా డీఎస్సీ, ఒంటరి మహిళలకు పింఛన్లు, డ్వాక్రా సంఘాల్లో రుణ వితరణలో ప్రాధాన్యత వంటి అంశాలతో పాటు ఉచితగ్యాస్ పథకమే కాకుండా కొద్దిరోజుల వ్యవధిలోనే అన్నదాత సుఖీభవ కింద రైతులకు అండగా నిలవడం, ఆగస్టు నుంచి మహిళలందరికి ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్న విషయాన్ని ప్రజలకు వివరించేందుకు అడుగులు వేస్తున్నామని దేవినేని ఉమా చెప్పుకొచ్చారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ మండవ కృష్ణకుమారి,డీసీ చైర్మన్ రాటకొండ చంద్రశేఖర్, మండల,గ్రామ,పట్టణ వార్డు తెదేపా నేతలు కూటమి నేతలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# జిల్లాలో తొమ్మిది లక్షల మందికి యోగాను చేరువచేశాం

- సమష్టి కృషి ఫలితమైన ఈ విజయాన్ని స్ఫూర్తిగా తీసుకుందాం
- అందరి జీవితాల్లో యోగా భాగమయ్యేలా ప్రోత్సహిద్దాం
- అమరావతి యోగా జిల్లాకు ఓ మంచి సంపద
- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ





**విజయవాడ,జూలై 2 (వార్తాప్రభ) :** యోగాంధ్ర-2025 ద్వారా జిల్లాలో తొమ్మిది లక్షల మందికి యోగాను చేరువచేశామని.. సమష్టి కృషి ఫలితమైన ఈ విజయంలో అమరావతి యోగా అండ్ ఏరోబిక్స్ అసోసియేషన్ కీలక భాగస్వామ్యం అందించిందని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. అమరావతి యోగా అండ్ ఏరోబిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏప్రిల్ 24 నుంచి జూన్ 12 వరకు ఉచిత వేసవి యోగా శిక్షణ శిబిరం జరిగింది. ఈ శిబిరంలో పాల్గొన్న 108 మందికి సర్టిఫికెట్లు అందించే కార్యక్రమం బుధవారం ఇందిరాగాంధీ మునిసిపల్ కార్పొరేషన్ స్టేడియంలోని అసోసియేషన్ కార్యాలయంలో జరిగింది. కార్యక్రమానికి కలెక్టర్ లక్ష్మీశ ముఖ్య అతిథిగా హాజరై సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో యోగాంధ్ర కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్లడంలో, బీఆర్‌టీఎస్ యోగా స్ట్రీట్‌లో ప్రత్యేక యోగా శిబిరాలు నిర్వహించడంలో అమరావతి యోగా కీలకపాత్ర పోషించిందని.. ఈ సంస్థ జిల్లాకు ఓ మంచి సంపద అని పేర్కొన్నారు. ఆరోగ్యకర సమాజ నిర్మాణానికి స్వచ్ఛమైన, మంచి ఆలోచనలు అవసరమని.. గొప్ప ఆలోచనలకు ఆస్కారం కల్పించేలా శారీరక, మానసిక ఆరోగ్యాన్ని పెంపొందించే సత్తా యోగాకు ఉందని.. ఇంత మంచి సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్తున్నందుకు అసోసియేషన్‌కు ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు తెలిపారు.

**నెగెటివ్ ఆలోచనలు దూరం:** యోగా సాధన వల్ల నెగెటివ్ ఆలోచనలు దూరమై.. తనువు, మనసంతా పాజిటివిటీతో నిండిపోతుందని.. దీనిద్వారా ఆరోగ్యకర సమాజ నిర్మాణం జరుగుతుందని కలెక్టర్ లక్ష్మీశ అన్నారు. జిల్లాలో ఖాళీ స్థలాలు, పార్కుల్లో యోగా సాధనకు ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. యోగాను ఒక వ్యాయామంగా మాత్రమే కాకుండా జీవితంలో ఒక భాగంగా చూడాలని గౌరవ ముఖ్యమంత్రి చెబుతుంటారని.. శారీరకంగా ఆరోగ్యంగా ఉండటమే కాకుండా మానసికంగానూ బలంగా ఉండాలంటే అది ఒక్క యోగాతోనే సాధ్యమని కలెక్టర్ లక్ష్మీశ పేర్కొన్నారు. కార్యక్రమంలో అమరావతి యోగా అండ్ ఏరోబిక్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు మిరియాల వెంకటేశ్వరరావు, అసోసియేషన్ ఉపాధ్యక్షుడు దాసరి కాశీవిశ్వనాథ్, రిటైర్డ్ డీసీపీ హరికృష్ణ, కార్యదర్శి పీవీ రమణ, కోశాధికారి ఎ.లావణ్యకుమార్, యోగా గురువు అంకాల సత్యనారాయణతో పాటు యోగా సాధకులు, అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కవులూరులో విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ



**జి.కొండూరు,జూలై 2 (వార్తాప్రభ) :** మండలంలోని కవులూరు గ్రామంలో మోడల్ ప్రాథమిక పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థిని విద్యార్థులకు గ్రామానికి చెందిన చెరుకూరి శ్రీనివాసరావు సహకారంతో తాడికొండ నారాయణరావు ఆర్థిక సహాయంతో బుధవారం నోటు పుస్తకాలు,పెన్నులు, పెన్సిల్లు అందజేశారు. పేద విద్యార్థులు విద్యలో చక్కగా రాణించి ఉన్నత స్థాయికి చేరాలని అందుకు అవసరమయ్యే సహాయ సహకారాలు ఎల్లవేళలా అందించడానికి తాను ఎప్పుడూ సిద్ధంగా ఉంటానని చెరుకూరి శ్రీనివాసరావు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కళానిధి, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# వర్షాకాలం ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



**తిరువూరు,జూలై 2 (వార్తాప్రభ) :** తిరువూరు పట్టణం ప్రజలు వర్షాకాలంలో అప్రమత్తంగా ఉండాలి ముఖ్యంగా మనం ఉంటున్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి ఇంటిలో వాడిన వేస్టు కాళీ ప్రదేశాలలో వెయ్యరాద వేయటం ద్వారా దోమల వృద్ధి చెంది అనారోగ్యాలకు గురవుతాము తప్పనిసరిగా వార్డులో తిరుగుతున్న మున్సిపల్ సిబ్బందికి చెత్తను అందించండి గౌరవ ఎమ్మెల్యే గారి ఆదేశాల మేరకు పట్టణంలో వర్షపు నీరు నిలవ లేకుండా కచ్చా డ్రైనేజీలు తీస్తున్న వార్డుల్లో డ్రైనేజీ సమస్య ఉంటే తక్షణమే మాకు తెలియజేయండి మా సిబ్బంది మీకు అందుబాటులో ఉంటారు అని మున్సిపల్ కమిషనర్ మనోజ ప్రజలకు విజ్ఞప్తి చేశారు

# రాష్ట్రంలో గంజా అక్రమ రవాణాపై ఉక్కుపాదం

- రెండు రోజుల వ్యవధిలో భారీగా గంజా స్వాధీనం, నలుగురు అరెస్ట్
- మత్తుపదార్థాల నిర్మూలనకు ఎక్సైజ్ శాఖ కఠిన చర్యలు





**విజయవాడ,జూలై 2 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం గంజాయి, మత్తుపదార్థాల ముప్పు నుంచి బయటపడేలా ఎక్సైజ్ శాఖ తీవ్ర కృషి చేస్తోంది. ఇటీవల రెండు రోజులపాటు జరిగిన విస్తృత దాడుల్లో గంజా అక్రమ రవాణాలో నలుగురిని అరెస్ట్ చేసి, భారీగా గంజా స్వాధీనం చేసుకున్నారు. ఈ చర్యలు ఎక్సైజ్ కార్యదర్శి ముఖేష్ కుమార్ మీనా నేతృత్వంలో, కమిషనర్ నిషాంత్ కుమార్ పర్యవేక్షణలో, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ రాహుల్‌దేవ్ శర్మ మార్గదర్శకత్వంలో విజయవంతంగా కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా ఆలూరి సీతారామరాజు జిల్లా దేవిపట్నం మండలంలోని ఇన్దుకూరుపేట గ్రామ సమీపంలో రాష్ట్ర టాస్క్ ఫోర్స్ బృందం గంజా రవాణాపై నిఘా పెట్టి, ఒక ఆటోను అడ్డగించి తనిఖీ నిర్వహించింది. ఆటోలో అక్రమంగా తరలిస్తున్న 180 కిలోల డ్రై గంజాను స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనలో ముగ్గురు వ్యక్తులను అరెస్ట్ చేశారు. వారిలో గల్లా రవితేజ, చెర్ల నరసింహారావు అలియాస్ చిన్న, గణేష్ ఉన్నారు. వీరంతా గంజా సరఫరా నెట్‌వర్క్‌లో భాగంగా ఉన్నట్టు అధికారులు అనుమానిస్తున్నారు. వారు వాడుతున్న ఆటో, మొబైల్ ఫోన్లు కూడా స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసు సంబంధించి మిగతా లింకులను గుర్తించేందుకు దర్యాప్తు కొనసాగుతోంది. అదే విధంగా గుంటూరు పట్టణంలో బృందం ఆకస్మిక తనిఖీలు నిర్వహించి గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ ప్రధాన ద్వారానికి సమీపంలో ఇద్దరు వ్యక్తులను పట్టుకుంది. వీరు తెలంగాణ రాష్ట్రానికి చెందినవారు. వారి వద్ద నుంచి 8.76 కిలోల డ్రై గంజా స్వాధీనం చేసుకున్నారు. ఈ గంజా ఖమ్మం జిల్లాకు చెందిన శివ అనే వ్యక్తి ద్వారా వారి వద్దకు వచ్చినట్టు ఆధారాలు లభించాయి. అరెస్ట్ అయినవారిలో గుగులోత్ యాకన్న, బూక్య భారతి ఉన్నారు. సరఫరాదారుడిగా గుర్తించబడిన శివ గురించి కూడా దర్యాప్తు కొనసాగుతోంది. ఈ రెండు దాడులు మత్తుపదార్థాల అక్రమ రవాణాపై అధికారులు చూపిన చురుకుతనానికి నిదర్శనంగా నిలిచింది. కమిషనర్ నిషాంత్ కుమార్ మాట్లాడుతూ, ఈ చర్యలు రాష్ట్రంలోని డ్రగ్ మాఫియాలను ఛేదించడానికి కీలకంగా నిలుస్తాయని తెలిపారు. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ రాహుల్‌దేవ్ శర్మ మాట్లాడుతూ, గంజా తరలింపులకు ఉపయోగించే మార్గాలపై నిత్యం నిఘా కొనసాగుతోందని, రాబోయే రోజుల్లో మరింత కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. కార్యదర్శి ముఖేష్ కుమార్ మీనా యువతకు పిలుపునిస్తూ గంజా, మత్తుపదార్థాల వలలో పడరాదని సమాజం ఆరోగ్యంగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు.

# దశదిన కర్మల కార్యక్రమానికి హాజరైన తిరువూరు శాసనసభ్యులు



**విస్సన్నపేట,జూలై 2 (వార్తాప్రభ) :** స్థానిక మండలానికి చెందిన వైభవ్ జ్యుయలరీ అధినేత తిరువూరు ఏఎంసీ వైస్ చైర్మన్ కుక్కడపు వెంకట నాగేశ్వరరావు మాతృమూర్తి సుశీలమ్మ దశదిన కర్మల కార్యక్రమంలో తిరువూరు శాసనసభ్యులు కొలికపూడి శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఆమె చిత్రపటానికి పుష్పాంజలు ఘటించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# సుపరిపాలనపాలన. తొలి అడుగు... తొలి తిరుపతి నుండే :ఎంపీ సానా సతీష్



**కాకినాడ,జూలై 2 (వార్తాప్రభ) :** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది పాలనలో అభివృద్ధి సంక్షేమ పథకం ప్రజలకు ఏమందించామనేది తెలియజేసేందుకు ఈ కార్యక్రమాన్ని రాష్ట్రమంతుట రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు శ్రీకారం చుట్టడం జరిగిందని రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు పేర్కొన్నారు. బుధవారం సాయంత్రం పెద్దాపురం నియోజవర్గంలో తొలి తిరుపతిలో జరిగిన సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో పెద్దాపురం ఎమ్మెల్యే చినరాజప్పతో కలిసి రాజ్యసభ సభ్యులు సాన సతీష్ బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన బహిరంగసభలో రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు మాట్లాడుతూ సుపరిపాలనపాలన తొలి అడుగు కాకినాడ జిల్లాలో తొలి అడుగు తొలి తిరుపతి నుండి ప్రారంభించడం జరిగిందన్నారు. పురాతనమైన దేవస్థానం తొలి తిరుపతి అభివృద్ధి చేసేందుకు పురవస్తు శాఖ వారితో చర్చించి దేవస్థానం అభివృద్ధికి ప్రణాళికతో మరొకసారి ఈ గ్రామానికి విచ్చేయడం జరుగుతుందని ఎంపీ సానా సతీష్ బాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ కాకినాడ పార్లమెంటు అధ్యక్షులు జ్యోతుల నవీన్ కుమార్, నాయకులు తోట నవీన్, నియోజకవర్గ టిడిపి పరిశీలకులు వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

# డ్రైనేజీ పూడికతీత



**తిరువూరు,జూలై 2 (వార్తాప్రభ) :** తిరువూరు నగర పంచాయతీ పరిధి లో 13 వ వార్డు నందు రెండు రోజుల నుంచి కురుస్తున్న వర్షాలకు ఇళ్లల్లోకి నీరు చేరి తీవ్ర ఇబ్బంది పడుతున్న ప్రజలకు, తిరువూరు మున్సిపల్ కమిషనర్ మనోజ తో మాట్లాడి, వెంటనే జెసిబి ని ఏర్పాటు చేయించి, వర్షపు నీరు ఇళ్లల్లోకి చేరకుండా, యుద్ధ ప్రాతిపదికన కచ్చా డ్రైనేజీ పూడిక తీపిస్తున్న, 13వ వార్డు కౌన్సిలర్ చిన్నారి రవి. వార్డు ప్రజల నుంచి కౌన్సిలర్ కి విశేష స్పందన లభిస్తుంది. వర్షాకాలం అవ్వటం తో చొరవ తీసుకుని డ్రైనేజి శుభ్రం చేయిస్తున్న కౌన్సిలర్ చిన్నారి రవి కి వార్డు ప్రజలు కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు .

# పోషకాలతో కూడిన ఆహారాన్ని అందించాలి



**అమలాపురం,జూలై 2 (వార్తాప్రభ) :** సంక్షేమ వసతి గృహాలు, డొక్కా సీతమ్మ మధ్యాహ్నబడి పథకంలో పోషక విలువలతో కూడిన ఆహారాన్ని సంపూర్ణంగా అందించాలని ఆహార భద్రత కమిషన్ సభ్యులు ఈ లక్ష్మీరెడ్డి తెలిపారు. కలెక్టరేట్ నందు ఆహార భద్రత కమిషన్ సభ్యులు ఈ లక్ష్మీరెడ్డి,మరొక సభ్యులు జక్కంపూడి కృష్ణ కిరణ్ జిల్లా సంక్షేమ వసతి గృహాల సంక్షేమ అధికారులు తూనికలు కొలతలు ఆహార భద్రత అధికారులతో సమావేశం నిర్వహించి నాణ్యమైన పోషక ఆహా రాన్ని లక్షిత వర్గాలకు సంతృప్తికరంగా అందిం చాలని సూచించారు. ఆహార భద్రత కమిషన్ ప్రజలకు వసతి గృహాల విద్యార్థినీ విద్యార్థులకు ఆహార భద్రతను కల్పిస్తూ పోషకాహారాన్ని అందించే లా పర్యవేక్షణ కొరకు ప్రభుత్వాలు ఏర్పాటు చేసిన సంస్థ రాష్ట్ర ఆహార భద్రత కమిషన్ అన్నారు. జాతీయ ఆహార భద్రతా చట్టం ప్రకారం కమిషన్ పనిచేస్తుందన్నారు. ప్రభుత్వ పథకాలను సమర్థ వంతంగా అమలు చేస్తూ, ప్రజల అర్హతలకు అనుగు ణంగా పూర్తి స్థాయిలో లబ్ధిని అందించేలా కృషి చేస్తుందన్నారు. బియ్యం, పప్పులు, గుడ్లు, వంట నూనె వంటి నిత్యావ సరాల నాణ్యతను పరిశీలన చేస్తామన్నారు. ఆహార పదార్థాలను నిల్వ చేసే విధానం, వంట శాలలు, స్టోర్ రూమ్లు పరిశుభ్రతను తనిఖీ చేయడం జరుగుతుంద న్నారు. లబ్ధిదారులకు అందాల్సిన ఆహార పదా ర్థాలు సరైన పరిమాణంలో సకాలంలో అందుతు న్నాయో లేదో కమీషన్ పరిశీలిస్తుందన్నారు. మధ్యాహ్న భోజన పథకం, అంగన్వాడీ పథకాలు వంటి ప్రభుత్వ ఆహార, పోషకాహార పథకాలు సక్రమంగా అమలు అవుతున్నాయో తనిఖీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఫుడ్ కమిషన్ చైర్మన్ లేదా సభ్యులు ఆకస్మి కంగా తనిఖీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కమిషన్ కు సివిల్ కోర్టుకు ఉండే అధికారాలు ఉన్నాయని లోపాలు గుర్తించినప్పుడు పూర్తి స్థాయిలో విచారణ చేస్తారని తెలిపారు. అధికారులు తమకు నిర్దేశించిన విధులు బాధ్యతలను సక్రమంగా నిర్వహిస్తూ ప్రభుత్వాలు ఆశించిన స్థాయిలో లక్షిత వర్గాల వారి పోషకాహార స్థాయిలను మెరుగుపర చడంలో పారదర్శకంగా అంకిత భావంతో పనిచే యాలని ఆయన స్పష్టం చేశారు. సమావేశం అనంతరం వసతి గృహాల ఆకస్మిక తనిఖీలకు బృంద సభ్యులు బయలుదేరి వెళ్లారు. ఈ కార్యక్రమంలో మరొక ఫుడ్ కమిషన్ సభ్యులు జక్కంపూడి కృష్ణ కిరణ్, జిల్లా పౌరసరఫరాల అధికారి అడపా ఉదయ్ భాస్కర్, సాంఘిక సంక్షేమ బీసీ సంక్షేమ వసతి గృహ సంక్షేమ అధికారులు, ఐసిడిఎస్ పిడి శాంతకుమారి, సిడిపిఓలు, బీసీ వెల్ఫేర్ అధికారి రమేష్, అసి స్టెంట్ సప్లై అధికారి శరత్, బాలాజీ తూనికలు కొలత లు అధికారులు తదిత రులు పాల్గొన్నారు

# ఖరీదైన ఉచిత దంత వైద్యానికి విశేష ప్రజా స్పందన



**గుడ్లవల్లేరు,జూలై 2 (వార్తాప్రభ) :** గుడ్లవల్లేరు మండలం సింగలూరులో రెండు రోజుల పాటు నిర్వహించిన అత్యంత ఖరీదైన ఉచిత దంత వైద్యానికి విశేష ప్రజా స్పందన లభించింది. బుధవారం స్థానిక భాగ్య విదాత చారిటబుల్ ట్రస్ట్ అధినేత డాక్టర్ బండారు శ్యామ్‌కుమార్, సరస్వతి దంపతుల ఆధ్వర్యంలో అత్యంత విలువైన రిమూవబుల్ కంప్లీట్ డెంచర్(తీసి పెట్టుకునే పూర్తి పళ్ల సెట్)లను ఉచితంగా అవసరమైన పేషెంట్లకు అందించారు. గుంటూరు సిబార్ దంత వైద్య కళాశాల రజతోత్సవ వేడుకల్లో భాగంగా సింగలూరు బండారు బ్రహ్మారావు, సీతామహాలక్ష్మి మెమోరియల్ కమ్యూనిటీ హాల్‌లో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. మచిలీపట్నం, గుడివాడ, అంగలూరు, గుడ్లవల్లేరు, పెడన, గూడూరు, పెనమలూరు వంటి వివిధ ప్రాంతాల నుంచి ఈ కార్యక్రమానికి పేషెంట్లు హాజరయ్యారు. గుంటూరు సిబార్ డెంటల్ వైద్య విభాగం వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ మన్నె ప్రకాష్, హెచ్‌వోడీ డాక్టర్ కడియాల కృష్ణకిషోర్‌తో పాటు వైద్యులు, సిబ్బంది 30మందికి పైగా ఈ వైద్య సేవలను అందించారు. గ్రామ కార్యదర్శి చాపరాల రాజేష్, గుడ్లవల్లేరు సాయి విద్యానికేతన్ అధినేత శింగంశెట్టి ఆదినారాయణ(చిన మాస్టారు), గ్రామస్తులు ఉద్దంటి శివనాగ మల్లేశ్వరరావు, కోటా పైడేశ్వరరావు, మాచర్ల రమణయ్య, బిట్రా అర్జునరావు, దోనేపూడి ప్రసాద్, ఆకురాతి రాఘవయ్య తదితరులు పాల్గొన్నారు.

# గోల్డ్ మెడల్ సాధించిన వికాస్ విద్యార్థిని



**విస్సన్నపేట,జూలై 2 (వార్తాప్రభ) :** స్థానిక వికాస్ పీజీ కళాశాలకు చెందిన పోతురాజు నాగరాణి ఎంఏ తెలుగు విభాగంలో కృష్ణా యూనివర్సిటీ గోల్డ్ మెడల్ సాధించినట్లు వికాస్ విద్యాసంస్థల అధినేత నరెడ్ల నర్సిరెడ్డి మీడియా సమావేశంలో తెలియజేశారు. ఎంఏ తెలుగు విభాగంలో 2021-2023 విద్యా సంవత్సరానికి సంబంధించి కృష్ణా యూనివర్సిటీ ఏడవ స్నాతకోత్సవంలో రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ విద్యాశాఖ మంత్రివర్యులు నారా లోకేష్ బాబు చేతుల మీదుగా గోల్డ్ మెడల్ అందుకోవడం జరిగిందన్నారు. విద్యా సంస్థ అధినేత ఎన్ నర్సిరెడ్డి,పీజీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చల్లా సుధీర్ రెడ్డి మరియు అధ్యాపకుల సిబ్బంది అభినందించారు.

# అస్ట్రోనాట్ అభ్యాసకురాలుగా జాహ్నవి ఎంపిక తెలుగుజాతికే గర్వకారణం-అశోక్ బాబు






**జి.కొండూరు,జూలై 2 (వార్తాప్రభ) :** అమెరికా కు చెందిన ప్రైవేట్ అంతరిక్ష పరిశోధన సంస్థ టైటాన్స్ స్పేస్ ఇండస్ట్రీస్-TSI 2029లో చేపట్టే స్పేస్ మిషన్‌లో దంగేటి జాహ్నవి అస్ట్రోనాట్ అభ్యాసకురాలుగా (ASCAN) గా ఎంపిక కావడం తెలుగుజాతికే గర్వకారణం అని సమగ్ర శిక్షా ఏఎంఒ అశోక్ బాబు అన్నారు. ఎన్టీఆర్ జిల్లా జి.కొండూరు మండలం కుంటముక్కల గ్రామ శివారు డాక్టర్.బి. ఆర్. అంబేద్కర్ గురుకులాన్ని జాహ్నవి బుధవారం సందర్శించారు. గురుకులం విద్యార్థిను లు,ఉపాధ్యాయులు జాహ్నవి కి ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో అశోక్ బాబు మాట్లాడుతూ ఒక గ్రామీణ ప్రాంతానికి చెందిన యువతి అంతరిక్ష ప్రయాణానికి అర్హత సాధించడం అంటే అది ఆమె విజయమే కాదు తెలుగు ప్రజల ఆత్మవిశ్వాసం అని పేర్కొన్నారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పశ్చిమ గోదావరి జిల్లాలోని పాలకొల్లుకు చెందిన 23 ఏళ్ల యువతి దంగేటి జాహ్నవి అంతరిక్షంలోకి అడుగుపెడుతున్న భారతీయ మహిళగా ఘనత సాధించారన్నారు.టైటాన్ స్పేస్ ద్వారా అంతరిక్షం లో కాలుమోపనుందని వెల్లడించారు. గురుకులం లో విద్యార్థినులు జాహ్నవి ని స్ఫూర్తిగా తీసుకొని ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డి సి ఓ మురళీకృష్ణ, గ్రామ సర్పంచ్ వంగూరి కుమారి, పాఠశాల ప్రిన్సిపాల్ బ్యూలా తదితరులు పాల్గొన్నారు.

# ఎడిటోరియల్

## అటు క్లాస్.. ఇటు మాస్.. చంద్రబాబు డబుల్ యాక్షన్

ఏపీ సీఎం చంద్రబాబు స్టైల్ మార్చారు. ప్రపంచ దిగ్గజ పారిశ్రామిక వేత్తలతో కాఫీ మీటింగులకు హాజరవుతున్న చంద్రబాబు.. మరోవైపు గ్రామాల్లో పర్యటిస్తూ పేద, మధ్య తరగతి ఇళ్లలో స్వయంగా కాఫీ, టీ కలుపుతూ వారిలో ఒకరిగా నడుస్తున్నారు. గతంలో ఎక్కువగా క్లాస్ లీడర్ గా ఇమేజ్ కోసం పరితపించిన ఆయన ఇప్పుడు మాస్ లీడర్ ముద్ర కోసం అడుగులు వేస్తున్నారని అంటున్నారు. తన 4.%వా% సర్కారులో 95 సీఎం ను చూస్తారని గతంలో చెప్పిన చంద్రబాబు.. అదే తరహాలో ప్రజల్లోకి వెళుతున్నా ఈ సారి కాస్త డిఫరెంట్ లుక్కులో కనిపిస్తుండటమే పొలిటికల్ సర్కిల్స్ లో ఆసక్తి రేపుతోంది.ఎప్పుడూ ఐటీ అంటూ టెక్నాలజీ వెంట పరుగులు తీసిన చంద్రబాబు ప్రస్తుతం రూటు మార్చినట్లు కనిపిస్తున్నారు. ఏఐ, డీప్ టెక్ అంటూ ఆధునిక సాంకేతికతను ప్రోత్సహిస్తూనే పేదలు, మధ్య తరగతి సంక్షేమ కార్యక్రమాలకు అధిక ప్రాధాన్యమిస్తున్నట్లు సంకేతాలు పంపుతున్నారు. ప్రతి నెలా సామాజిక భద్రత పింఛన్ల పంపిణీకి గ్రామాల్లో పర్యటిస్తున్న చంద్రబాబు తన టూర్ బోరు కొట్టకుండా ఉండేలా సరికొత్త ప్రణాళిక అమలు చేస్తున్నారు.జులై నెలలో పింఛన్లు పంపిణీ చేయడానికి తూర్పు గోదావరి జిల్లాలో పర్యటించిన చంద్రబాబు మార్గ మధ్యలో ఓ కిరాణా షాపు వద్ద తన కాన్వాయ్ ని ఆపి ఆ దుకాణ దారుతో ముచ్చటించారు. వ్యాపారం ఎలా సాగుతున్నది అడిగి తెలుసుకున్నారు. ఆ కుటుంబ సభ్యులతో సెల్ఫీ తీసుకోవడమే కాకుండా, అక్కడే ఉన్న ఓ చర్మకారుడుని తన పక్కసీట్లో కూర్చొబెట్టుకుని సుమారు రెండు కిలోమీటర్లు ప్రయాణించారు.ఆ తర్వాత ఆ చర్మకారుడి ఇంటికి వెళ్లి ఆయనకు పింఛను అందజేశారు. 2024 జూన్ లో అధికారంలోకి వచ్చిన నుంచి ప్రతి నెలా 1వ తేదీన చంద్రబాబు ఇలా పింఛన్లు అందజేస్తూనే ఉన్నారు. అయితే గతంలో ఆయన ఏ ఇంటికి వెళ్లినా వారి కష్టసుఖాలు తెలుసుకోవడం, వారెంట్లో కాఫీ, టీ తాగుతూ తాను సామాన్యుడినే అన్న సంకేతాలిచ్చేందుకు ప్రాధాన్యమిచ్చేవారంటున్నారు.సుమారు 45 ఏళ్లుగా రాష్ట్ర రాజకీయాల్లో ఉన్న చంద్రబాబులో గతంలో ఎప్పుడూ ఈ యాంగిల్ చూడలేదని అంటున్నారు. 1995లో తొలిసారి ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన చంద్రబాబు దాదాపు 16 ఏళ్లు సీఎంగా పనిచేశారు. 1995-99 మధ్య దాదాపు తొమ్మిదిన్నరేళ్లు ఏకధాటిగా సీఎంగా పనిచేసిన చంద్రబాబు ఆ సమయంలో ఎక్కువగా కార్పొరేట్ శక్తులను ప్రోత్సహించేవారు. పారిశ్రామిక పెట్టుబడులు వస్తే రాష్ట్రం అభివృద్ధి పథాన నడుస్తుందని నమ్మిన చంద్రబాబు ఐటీ రంగానికి ఎక్కువ ప్రాధాన్యమిచ్చేవారు. అదే సమయంలో పట్టణాలు, నగరాల అభివృద్ధి చర్యలు తీసుకునేవారు. ఆయన విధానాలను విమర్శించేందుకు వ్యవసాయంపై అప్పట్లో చంద్రబాబు చేసిన వ్యాఖ్యలను ప్రతిపక్షాలు బాగా ఉపయోగించుకునేవి.ఇలా మోడరన్ సీఎంగా గుర్తింపు తెచ్చుకోవడమే కాకుండా పట్టణ మధ్యతరగతి బాగా దగ్గరయ్యారు చంద్రబాబు. అదే సమయంలో గ్రామీణ పేదలకు దూరమయ్యారు. దీంతో పలుమార్లు ఎన్నికల్లో చంద్రబాబుతోపాటు టీడీపీ ప్రతికూల ఫలితాలను చవిచూడాల్సివచ్చిందని విశ్లేషణలు ఉన్నాయి. అయితే ఈ సారి చంద్రబాబు అటు క్లాస్ లీడర్ గానే కాకుండా, మాస్ ఇమేజ్ తెచ్చుకునేలా ప్రయత్నాలు చేస్తున్నారు. రాజకీయంగా పేదలు, మధ్య తరగతి వారికి దగ్గరయ్యేలా సంక్షేమ పథకాలను అమలు చేస్తూనే వాటి ప్రచారానికి తానే స్వయంగా రంగంలోకి దిగుతున్నారు.సాదాసీదా పర్యటనలతో ప్రతి నెలా పేదలతో మమేకయ్యేలా అడుగులు వేస్తున్నారు. ఒకవైపు బిల్ గేట్స్, టీసీఎస్ చైర్మన్ చంద్రశేఖరన్, రిలయన్స్ గ్రూప్ అధినేత ముఖేశ్ అంబానీ వంటివారిని కలుస్తూనే రోజు కూలీలతోనూ సమావేశమై వారి సాదక బాధలు తెలుసుకుంటూ తన రూటు మారిందని తెలియజేస్తున్నారని అంటున్నారు.

## టి బి నియంత్రణ కోసం ప్రైవేటు ఆసుపత్రుల బాట పట్టిన టి బి నియంత్రణ విభాగం సిబ్బంది





**విజయవాడ పశ్చిమ జూలై 2 :(వార్తా ప్రభ ప్రతినిధి)**కేంద్ర ప్రభుత్వ లక్ష్యం నెరవేర్చి టి బి రహిత సమాజం కోసం రాష్ట్ర, నగర టి బి నియంత్రణ విభాగం అధికారులు, సిబ్బంది నిత్యం టి బి తో యుద్ధమే ప్రకటించిన చందంగా పాటు పడుతున్నారు. దానిలో భాగంగా ఉన్నతాధికారుల ఆదేశాలు తూ.. చా.. తప్పకుండా అమలు చేస్తున్నారు. బుధవారంప్రధానమంత్రి టి బి ముక్తి భారత్ అభియాన్ ప్రోగ్రాంలో భాగంగా టి బి నియంత్రణ సిబ్బంది ప్రైవేటు ఆస్పత్రులను సందర్శించారు. పిల్లలలో టి బి అనుమానితులను ప్రభుత్వ ఆసుపత్రులకు తెలియ చేయవలసినదిగా కొత్తపేట గణపతిరావు రోడ్డు లోని అవాల ఆసుపత్రి చిన్నపిల్లల వైద్యులు డాక్టరు ఆవాల రుద్ర నాగేంద్ర బాబుకి విజ్ఞప్తి చేశారు. అలాగే అదే ప్రాంతంలో ఉన్న మమత ఆసుపత్రి అధినేత ప్రముఖ చిన్న పిల్లల వైద్యులు డాక్టరు శ్రీదేవి ని కూడా కలిసి టి బి లక్షణాలు ఉన్న తల్లిపిల్లలు తారసపడితే ప్రభుత్వం ఆసుపత్రికి పంపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రాం అధికారి దినేష్, ప్రైవేటు పబ్లిక్ మోనటరింగ్ లీలా, హెల్త్ విజిటర్స్ లలిత కుమారి, భవ్య ప్రాజెక్ట్ శివపార్వతి తదితరులు పాల్గొన్నారు.

# ఎన్డీయే కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలు జెట్ స్పీడ్ లో అమలు చేస్తోంది

- విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని)
- వించిపేటలో సుపరిపాలనలో తొలి అడుగు ప్రారంభించిన ఎంపీ కేశినేని చిన్ని
- 55వ,50 వ డివిజన్లలో ఇంటింటికి వెళ్లి అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు వివరించిన ఎంపీ
- తల్లికి వందనంతో విద్యార్థుల కుటుంబాల్లో ఆనందం
- త్వరలో పీ4 లింక్ ద్వారా మహిళలకు ప్రతి నెల రూ.1500 భృతి
- ప్రజలతో మాట్లాడి వారి సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకున్న ఎంపీ కేశినేని చిన్ని
- సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన
- ఎంపీ కేశినేని శివనాథ్ కి ఘనస్వాగతం పలికిన టిడిపి శ్రేణులు, ప్రజలు







**విజయవాడ పశ్చిమ జూలై 2 :(వార్తా ప్రభ ప్రతినిధి)**గత ప్రభుత్వ హయంలో రాష్ట్ర ప్రజలు సంక్షేమానికి, అభివృద్ధికి దూరంగా వున్నారు. అందుకే ఎన్డీయే కూటమి అధికారంలో రాగానే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సంక్షేమం, అభివృద్ధి పై ప్రత్యేక దృష్టి పెట్టారు. రాష్ట్రంలో లోటు బడ్జెట్ లో వున్న సంక్షేమం, అభివృద్ధి ప్రజలకు చేరువ చేయాలనే లక్ష్యంతో అధికారంలో రాగానే చెప్పిన విధంగా పెన్షన్ వెయ్యి రూపాయలు పెంచి...ప్రతి నెల ఒకటో తారీఖు నాలుగు వేల రూపాయలు ఎన్డీయే కూటమి అందించటంతో పాటు సూపర్ సిక్స్ పథకాలు జెట్ స్పీడ్ లో అమలు చేస్తోందని విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) అన్నారు .విజయవాడ పశ్చిమ నియోజకవర్గం 50వ, 55వ డివిజన్ లో ఎంపీ కేశినేని శివనాథ్ సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. మాజీ ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న, టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి నాగుల్ మీరా,ఎమ్మెల్సీ బీద రవిచంద్ర యాదవ్, మాజీ ఎమ్మెల్సీ మంతెన వెంకట సత్యనారాయణ రాజు లతో కలిసి ఇంటింటికి వెళ్లి ఎన్డీయే కూటమి ప్రభుత్వం ఏడాదిగా చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రజలకు వివరించారు. వారి అందుతున్న సంక్షేమ పథకాలపై ప్రజల అభిప్రాయాలు అడిగి తెలుసుకున్నారు. ప్రతి కుటుంబం ఎంపీ కేశినేని శివనాథ్ కి కూటమి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలపై వారి ఆనందం వ్యక్తం చేశారు. తల్లికి వందనం ఒకటి రెండు కుటంబాలు పడలేదనే విషయం ఎంపీ కేశినేని శివనాథ్ దృష్టికి రాగా, వారికి వచ్చే విధంగా ప్రయత్నం చేస్తామని తెలియజేశారు. అదే విధంగా పలు ప్రజల సమస్యలు ఆయన దృష్టికి తీసుకురాగా ఎంపీ కేశినేని శివనాథ్ సంబంధిత అధికారులతో మాట్లాడి ఆ సమస్యలను సత్వరమే పరిష్కారము చేస్తామని తెలిపారు. అదే విధంగా ఎంపీ కేశినేని శివనాథ్ 50వ డివిజన్ లో శానిటేషన్ కార్యాలయాన్ని సందర్శించి వర్షా కాలం రానున్న నేపథ్యంలో ఎలాంటి జాగ్రత్తలు తీసుకుంటున్నారో అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీ కేశినేని శివనాథ్ మాట్లాడుతూ రాష్ట్రం లోటు బడ్జెట్ లో వున్నసంక్షేమం, అభివృద్ధి విషయంలో ఎక్కడ రాజీ పడకుండా రాష్ట్రాన్నిముందుకు తీసుకువెళుతున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృషిని, అమలు చేస్తున్న పథకాలను ప్రజలకు సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో వివరించటం జరిగిందన్నారు. ప్రతి పక్షంలో వున్నప్పుడు ప్రజా సమస్యలపై పోరాడామని...అధికారం లో వచ్చిన తర్వాత ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిత్యం ప్రజల్లోనే వుంటున్నామన్నారు. ప్రజలకు సంక్షేమ, అభివృద్ధి ఫలాలు అందే విషయంలో ఎలాంటి లోపం లేకుండా చేయాలనే ఉద్దేశ్యంతో సీఎం చంద్రబాబు నాయుడు కూటమి ప్రభుత్వం ఏడాది పాలన పూర్తి అయిన సందర్భంగా సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని తెలిపారు. ఇంటింటికి తిరిగి కూటమి ప్రభుత్వం పనితీరు, అందిస్తున్న సంక్షేమ పథకాలపై వారి అభిప్రాయాల తెలుసుకోవటంతో పాటు ప్రజల సమస్యలు, ఇబ్బందులు తెలుసుకుంటూ....ఆ సమస్యలను అధికారుల సహకారంతో అక్కడిక్కడే పరిష్కరిస్తున్నట్లు తెలిపారు. గత ప్రభుత్వం పేదలకు రూ.5లకు అన్నం పెట్టే అన్న క్యాంటీన్లు మూసివేస్తే...సీఎం చంద్రబాబు నాయుడు అధికారంలోకి వచ్చిన ఏడాదిలోపే రాష్ట్రంలో 204 అన్న క్యాంటీన్లు పునరుద్ధరించినట్లు తెలిపారు. త్వరలో గ్రామీణ ప్రాంతాల్లో కూడా అన్న క్యాంటీన్లు ప్రారంభించేందుకు సీఎం చంద్రబాబు కృషి చేస్తున్నాడన్నారు. అలాగే మహిళలకు ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందిస్తుండటంతో మహిళలకు ఆర్థికంగా ఉపయోగకరంగా వుందన్నారు. తల్లివందనం పథకం కింద ఇంట్లో ఎంత మంది చదువుకుంటే అంతమందికి పదిహేను వేల రూపాయలు ఇవ్వటం జరిగిందన్నారు. పాఠశాలలు తెరిచే సమయానికి తల్లివందనం కింద ఇంట్లో ఎంత మంది విద్యార్థులు వుంటే అంత మందికి పదిహేను వేల రూపాయల చొప్పున ఇవ్వటంతో విద్యార్థుల తల్లిదండ్రులు ఆనందంగా వున్నారని తెలిపారు. అదే విధంగా ఆగస్టు 15వ తేదీ నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అమలు చేయబోతున్నారని, ఇందువల్ల ఆటో డ్రైవర్ల ఎలాంటి ఇబ్బంది కలగకుండా వుండేందుకు ఆగస్టు 14వ తేదీ పదిహేను వేల రూపాయాలు ఆటో డ్రైవర్లకు అందించనున్నట్లు తెలిపారు. అలాగే నిరుద్యోగ భృతి కూడా నిరుద్యోగులకు అందించేందుకు డేటా సేకరణ పూర్తి అయిందని, మరో మూడు నెలల్లో నిరుద్యోగ భృతి అందించటానికి ప్రణాళికలు సిద్దం చేసినట్లు వెల్లడించారు. పీ 4 లింక్ ద్వారా ప్రతి నెల మహిళలకు ప్రతినెల రూ.1500 భృతి ఇచ్చేందుకు కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టినట్లు తెలిపారు. రైతు సంక్షేమం కోసం ఈ నెలాఖరులో అన్నదాత సుఖీభవ పథకం రైతులకు రూ.20 వేలు అందించనున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈ ఏడాదిలో చెప్పినవే కాకుండా ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం ఎన్నో కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. .కొండ ప్రాంతాల్లో నివసించే వారి స్థలాలు రెగ్యూలరైజ్ చేయటం కోసం జి.వో నెంబర్ 30 తీసుకురావటం జరిగిందన్నారు. అలాగే ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేయటం జరిగిందన్నారు. వైసిపి నాయకులు చెప్పే దానికి చేసే దానికి పొంతన వుండదన్నారు. వైసిపి హయంలో ప్రజలను పీడించి, రాష్ట్రాన్నిదోచుకు తినటమే జరిగిందన్నారు. గంజాయి బ్యాచ్, బ్లేడ్ బ్యాచ్ కోసం పర్యటనలు చేసే ఆరాచక శక్తులు ప్రజల చెంతకి వస్తే తగిన బుద్ది చెప్పటానికి సిద్దంగా వున్నారని హెచ్చరించారు. తెలుగు దేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రతిపక్షంలో వున్నా, అధికారంలో వున్నా నిత్యం ప్రజలతో వుంటూ ప్రజల సమస్యల పరిష్కారానికి రాష్ట్రాభివృద్ధికి కృషి చేస్తారని, వైసిపి నాయకులాగా ఇంట్లో కూర్చొని బూటకపు మాటలు చెప్పమన్నారు. ఈ కార్యక్రమంలో 55వ డివిజన్ అధ్యక్షుడు ఎమ్.డి. జాహిద్, 50వ డివిజన్ అధ్యక్షురాలు కొప్పుల గంగ అరుణ శ్రీ, ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ డూండి రాకేష్, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఎం ఎస్ బేగ్, రాష్ట్ర మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి పతావుల్లా, రాష్ట్ర అధికార ప్రతినిధి సయ్యద్ రఫీ, తెలుగు మహిళ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు షేక్ ఆశా, పశ్చిమ నియోజకవర్గ పరిశీలకులు చిట్టాబత్తుని శ్రీనివాసరావు, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు సొంగా సంజయ్ వర్మ, జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షుడు కరీముల్లా, టిఎన్ఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి చరణ్ సాయి యాదవ్, నియోజకవర్గ తెలుగు మహిళ అధ్యక్షురాలు సుఖాసి సరిత, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు ఆర్.మాధవ, నియోజకవర్గ బిసి సెల్ అధ్యక్షుడు నమ్మి భాను ప్రకాష్ యాదవ్, సీనియర్ నాయకులు మరుపిళ్ల తిరుమలేశు, క్లస్టర్ ఇన్చార్జ్ ధనేకుల సుబ్బారావు, టిడిపి దళిత సీనియర్ నాయకులు కామా దేవరాజులతో పాటు క్లస్టర్, బూత్ ఇన్చార్లు, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ పోలీసులను చూసి ద్విచక్ర వాహన చోదకులు యు టర్న్ తీసుకుని పలాయనం







**విజయవాడ పశ్చిమ జూలై 2 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ట్రాఫిక్ పోలీసులు నగరంలో నలు దిక్కులా కాపు కాసి ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘనకి పాల్పడిన వారిపై జరిమానా విధించడం వాహనాలు చోదకులకు అస్సలు మింగుడు పడ్డంలేదు. కానీ వాహనాలు చోదకులు మాత్రం ముక్కూ ముఖం తెలియని అంతకుముందు ఎలాంటి పరిచయాలు లేని వారిని అప్రమత్తం చేస్తూ తమ తమ ఐక్యతను చాటుకొంటున్నారు. పోలీసులు పొంచి ఉన్నారు జాగ్రత్త అంటూ తమకు ఎదురైన ద్విచక్ర వాహనాల చోదకులను హెచ్చరిస్తున్నారు. దాంతో అప్రమత్తమైన వాహనాలు చోదకులు పోలీసులు భారిన పడకుండా యూటర్న్తీసుకుని తృటిలో తప్పించుకుని పారిపోతున్నారు. వెస్ట్ ట్రాఫిక్ డివిజన్ పరిధిలోని భవానిపురం సెక్టార్ ట్రాఫిక్ పోలీసులు బుధవారం మధ్యాహ్నం మిల్క్ ఫ్యాక్టరీ సమీపంలో ఉన్న సి వి ఆర్ ఫ్లై ఓవర్ బ్రిడ్జి పై జరిమానా విధిస్తుండగా బ్రిడ్జి మూడు దారుల నుండి పైకి వస్తున్న వాహనాలు చోదకులు తమ సహచర వాహనాలు చోదకులు అందించిన సమాచారం వల్ల చాలామంది “”యూటర్న్”” తీసుకుని పరారైయ్యారు ఇక్కడ ట్రాఫిక్ ఎస్ ఐ.. ఎమ్ శివరామ కృష్ణ ,ట్రాఫిక్ పోలీసులు అందిన వారికి అందినట్టు జరిమానా విధించారు. బుధవారం సాయంత్రం ట్రాఫిక్ ఎస్ ఐ ఆంజనేయులు బృందం ట్రాఫిక్ నిబంధనలు పాటించని వారికి జరిమానాలు విధించారు. ఐతే లైసెన్సు లేని వారికి, వాహనాలు రికార్డుల చూపించని వారికి, హెల్మెట్ లేనివారికి భారీగానే జరిమానాలు విధించారు.

## వై య స్సార్ కాంగ్రెస్ పార్టీ మండల కార్యదర్శి గా నమ్మిక ఏసుబాబు (బాబులు)



**రెడ్డిగూడెం జులై 02(వార్తా ప్రభ):** రెడ్డిగూడెం మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కుప్పిరెడ్డి వెంకట్ రెడ్డి అధ్యక్షతన రెడ్డిగూడెం మండల వైయ స్సార్ కాంగ్రెస్ పార్టీ మండల కార్యదర్శిగా నమ్మిక ఏసుబాబు (బాబులు)ని ప్రకటించినారు. ఈ సందర్భంగాపలువురు నాయకులు శుభాకాంక్షలు తెలియజేసినారు.ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## చిత్తలూరులో మాజీ ఎమ్మెల్యే మేకపాటి పరామర్శ



**చేజర్ల జులై 02 (వార్తాప్రభ)** మండలంలోని చిత్తలూరు గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన తాళ్ల వినోద్ కుమార్ కుటుంబ సభ్యులను ఆత్మకూరు నియోజకవర్గ మాజీ శాసన సభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డి పరామర్శించారు.బుధవారం చిత్తలూరు గ్రామానికి వెళ్లిన మాజీ ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి వినోద్ కుమార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.తాళ్ల వినోద్ కుమార్ సతీమణి దొరసానమ్మ గత వైఎస్సార్సీపీ ప్రభుత్వంలో వాలంటీర్ గా విధులు నిర్వహిస్తూ ఉండేవారు.వినోద్ కుమార్ మృతికి గల కారణాలు అడిగి తెలుసుకుని కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు.భవిష్యత్ లో అండగా ఉంటామని వారికి తెలిపారు.

## పండుగలా 39వ డివిజన్ లో సుపరిపాలన లో తొలి అడుగు కార్యక్రమం



**విజయవాడ పశ్చిమ జూలై 2 :(వార్తా ప్రభ ప్రతినిధి)** విజయవాడ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని స్థానిక 39 వ డివిజను కామకోటినగర్ లో సుపరిపాలన లో తొలి అడుగు కార్యక్రమం పండుగ లా నిర్వహించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, పార్లమెంటు సభ్యులు కేశినేని శివనాథ్ (చిన్ని) ఆదేశాలతో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుద్దా వెంకన్న గ సూచలనతో డివిజన్ పార్టీ అధ్యక్షులు కె శివ ఆధ్వర్యంలో “సూపరిపాలనలో తొలి అడుగు” కార్యక్రమాన్ని ప్రతి ఇంటికి తిరిగి ప్రజల అభిప్రాయాలు తెలుసుకొన్నారు. ఈ సందర్భంగా డివిజన్ అధ్యక్షులు కె శివ మాట్లాడుతూ కూటమి పాలనలో ప్రజలు ఎంతో సంతోషంగా ఉన్నారని చంద్రబాబు పాలనకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని తెలిపారు. కార్యక్రమంలో డివిజన్ ప్రధాన కార్యదర్శి ఖండవిల్లి సాంబశివయ్య, యూనిట్ ఇంచార్జ్ రెంటపల్లి రవికుమార్, డివిజన్ నాయకులు ఏలూరు వెంకన్న , నక్కా కృష్ణ ,రుద్రారపు లీలానాగరాజు,రామిశెట్టి విజయ్, మాచవరపు సాంబశివరావు,నేరేళ్ల నవీన్. డివిజన్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## రోడ్డుపైన వర్షపు నీటి నిల్వలు ఉండరాదు

### వర్షాకాలం దృశ్య అధికారులు అప్రమత్తంగా ఉంటూ తగిన చర్యలు తీసుకోవాలి విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్ ఎం ఆదేశాలు





**విజయవాడ పశ్చిమ జూలై 2 :(వార్తా ప్రభ ప్రతినిధి)** వర్షాకాలం దృశ్య అధికారులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉంటూ వర్షపు నీటి నిలువలు రోడ్డుపైన ఉండకుండా తగిన చర్యలు తీసుకోవాలని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అన్నారు. బుధవారం ఉదయం తన పర్యటనలో భాగంగా ప్రకాశం బ్యారేజ్ నుండి రామవరప్పాడు రింగ్ వరకు, ఏలూరు రోడ్డు లలో పారిశుధ్య నిర్వహణ మరియు కృష్ణలంక, రాణి గారి తోట, ఈఎస్ఐ హాస్పిటల్ రోడ్డు, డెంటల్ కాలేజ్ రోడ్డు పరిసర ప్రాంతాలన్నీ పర్యటించి క్షేత్రస్థాయిలో పరిశీలించారు.వర్షాకాలం దృశ డిసిల్టింగ్ పనుల్లో ఎటువంటి జాప్యం ఉండరాదని అన్నారు. డెంటల్ కాలేజ్ వద్ద పేరుకుపోయిన వ్యర్థాలను, సిల్ట్ ను చూసి త్వరతగతిన పూర్తిచేసి మురుకు నీరు పారుదలకు ఎటువంటి అంతరాయం లేకుండా చూసుకోవాలని, అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తుండాలని అన్నారు పారిశుద్ధ్య నిర్వహణలో ఎటువంటి అలసత్వం ఉండరాదని నగరాన్ని పరిశుభ్రంగా ఉంచాలని అన్నారు. తదుపరి కృష్ణలంక, రాణి గారి తోటలో ఉన్న అన్న క్యాంటీన్ ను పరిశీలించారు. ఆహారంలో నాణ్యత, సమయపాలన, పారిశుధ్య నిర్వహణలో ఎటువంటి లోపం లేకుండా నోడల్ ఆఫీసర్లు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తుండాలని అధికారులను ఆదేశించారు.ఈ పర్యటనలో జోనల్ కమిషనర్ కే షమీ, ఇన్చార్జ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ గోపాలకృష్ణ నాయక్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సామ్రాజ్యం, అసిస్టెంట్ సిటీ ప్లానర్ మోహన్ బాబు, బయాలజిస్ట్ కామేశ్వరరావు, ఇంజనీరింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

## గుర్తు తెలియన వ్యక్తి దారుణ హత్య

**కడప, జూలై 2 :(వార్తా ప్రభ ప్రతినిధి)** : గుర్తుతెలియని వ్యక్తి దారుణ హత్యకు గురయ్యాడు. బండరాళ్లతో కొట్టి చంపినట్లు అన్నవాళ్ళను పోలీసులు గుర్తించారు. యర్రగుంట్ల మార్కెట్ యార్డ్ లో గోడౌన్ వెనుక వైపు హత్య జరిగింది. మృతుడు నైట్ ప్యాంటు గ్రే కలర్ లైన్ షర్ట్ తో వున్నాడు. పోలీసులు సంఘటన స్థలికి చేరుకొని విచారిస్తున్నారు.

# ఎన్డీయే కూటమి ప్రభుత్వం తరుపున ఎమ్మెల్యే సుజనా చౌదరి ఏడాదిలో ఎన్నో మెరుగైన సేవలు

- పశ్చిమ నియోజకవర్గంలో ప్రతి అడుగు ప్రగతి పథం వైపే
- సుజనా ఫౌండేషన్ చొరవతో విద్యా, వైద్య సేవలపై ప్రత్యేక దృష్టి
- రాజకీయాలకతీతంగా సేవలు .....నిత్యం అందుబాటులో ఎన్డీఏ కార్యాలయం








**విజయవాడ పశ్చిమ జూలై 2 :(వార్తా ప్రభ ప్రతినిధి)**కేంద్రమంత్రిగా, రాజ్యసభ సభ్యునిగా తమ సేవలందించిన సుజనా చౌదరి 2024 సార్వత్రిక ఎన్నికల్లో తొలిసారిగా విజయవాడ పశ్చిమ నియోజకవర్గం నుంచి పోటీ చేసి 47 వేల 32 ఓట్ల అత్యధిక మెజారిటీ సాధించిన విషయం తెలిసిందే ! టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి అభ్యర్థిగా విజయం సాధించి తొలిసారి అసెంబ్లీలో అడుగు పెట్టిన సుజనా ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం తొలి ఏడాదిలోనే హామీలు అమలుపై ప్రత్యేక శ్రద్ధ కనబరిచారు.సుజనా చౌదరి ఏడాది పాలనలో పేదలకు గుడిబండలుగా మారిన విద్య ,వైద్యం మీద ప్రత్యేక దృష్టి సారించి ప్రభుత్వ పాఠశాలలు , ప్రభుత్వ ఎయిడెడ్ పాఠశాలలు, ప్రభుత్వ జూనియర్ కళాశాలల విషయంలో మౌలిక సదుపాయాల కల్పనకు మార్గదర్శకంగా సుజనా ఫౌండేషన్ ద్వారా బాటలు వేస్తూ ఎమ్మెల్యే అంటే ఇలా ఉండాలి అని ప్రజలందరి చేత శభాష్ అనిపించుకున్నారని స్థానిక ప్రజలు కితాబిచ్చారు.పశ్చిమ పరిధిలో పేదలకు, బడుగు బలహీన వర్గాల ప్రజలకు ఆపన్న హస్తాన్ని అందిస్తూ నేనున్నానన్న భరోసాను సుజనా చౌదరి కల్పిస్తున్నారు. రాజకీయాలకతీతంగా పాలన అందిస్తూ పదవులకు వన్నెతెచ్చిన వ్యక్తి సుజనా చౌదరి.ఎమ్మెల్యేగా గెలుపొందిన అనతి కాలంలోనే విశేష సేవలు అందిస్తూ తనదైన ముద్ర వేసుకున్నారు. సొంత నియోజకవర్గం పశ్చిమ కోసం తన మానస పుత్రిక అయిన సుజన ఫౌండేషన్ ద్వారా ఉద్యోగమేళాలు నిర్వహిస్తూ ఉపాధి అవకాశాలను కల్పిస్తున్నారని ఆయన చేయూత పట్ల లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.సుజనా ఫౌండేషన్ ద్వారా మెడికల్ క్యాంపులను నిర్వహిస్తూ కార్పొరేట్ వైద్యాన్ని సామాన్యులకు ఉచితంగా అందుబాటులో తీసుకొచ్చారు. ఆరోగ్య సంరక్షణలో ముందస్తు రోగ నిర్ధారణ యొక్క ప్రాముఖ్యతను గుర్తించిన ఎమ్మెల్యే సుజనా రెండు మొబైల్ మెడికల్ బస్సులను ఏర్పాటు చేసి మెరుగైన చికిత్సలను అందించడానికి సిద్ధమయ్యారు.ముందస్తు రోగనిర్ధారణ పరీక్షల వలన హైపర్ టెన్షన్, డయాబెటిస్, క్యాన్సర్, గర్భాశయముఖ ద్వారా క్యాన్సర్ల పరీక్షలను మరియు ఎక్స్‌రే, 2డీ ఎకో, ఈసీజీ , కంటి, డెంటల్ వంటి తదితర పరీక్షలను ఉచితంగా చేసి పేదల జీవన ప్రమాణాలను మెరుగుపరుస్తున్నారు. ప్రజలకు మరింత సేవ చేయడం కోసం సుజనా మిత్రా కో%-% ఆర్డినేటర్లను ఏర్పాటు చేసి వారిచే సమస్యలను గుర్తించి త్వరితగతిన పరిష్కరిస్తున్నారు. గత వైసీపీ పాలనలో అభివృద్ధికి నోచుకోని పశ్చిమ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలనే కంకణం కట్టుకున్న సుజనా తొలి ఏడాదిలో పశ్చిమ నియోజకవర్గ వ్యాప్తంగా రూ.1500 కోట్లతో స్వల్పకాలిక, దీర్ఘకాలిక ప్రాజెక్టుల అమలుకు శ్రీకారం చుట్టారు.బుడమేరు వరదల సమయంలో నేనున్నాననే భరోసా కల్పిస్తూ 12 రోజులపాటు రెండు లక్షల మంది వరద బాధితులకు నిరంతరం ఆహారాన్ని, తాగునీటిని, వైద్య సదుపాయాలను కల్పించారు. విద్యార్థులు ఆకలితో ఉండకూడదని ఆయన ప్రారంభించిన సుజనా విద్యాన్న పూర్ణ పథకం కబేళాలోని జూనియర్ కళాశాల విద్యార్థిని, విద్యార్థులకు వరంగా మారింది.186 మంది విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని ఉచితంగా అందించడంతో ఆ కళాశాలలో ఉతీర్ణత శాతం పెరిగింది. విద్యార్థుల తల్లిదండ్రులు ఎమ్మెల్యే సుజనాకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నారని అందుకే సుపరిపాలన తొలి అడుగులు కార్యక్రమానికి అనూహ్య స్పందన లభించింది.మత్తు పదార్థాల వినియోగ నియంత్రణపై నేటి యువత చైతన్యవంతం కావాలని అప్పుడే నవ సమాజ నిర్మాణాన్ని స్థాపించవచ్చని నమ్మిన వ్యక్తి సుజనా చౌదరి, సుజనా ఫౌండేషన్ ద్వారా క్రిస్ప్, ఎం.పీ.వై.ఎం స్వచ్ఛంద సంస్థల సహకారంతో పలు అవగాహన సదస్సులను నిర్వహించి విద్యార్థిని విద్యార్థులను చైతన్య పరుస్తున్నారు. అంతేకాకుండా అధ్యాపకులకు, ఉపాధ్యాయులకు సైతం డ్రగ్ అవేర్నెస్‌పై అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు.అదేవిధంగా అంగన్ వాడి కేంద్రాల రూపురేఖలను సమూలంగా మార్చేందుకు సుజనా ఫౌండేషన్ నడుం బిగించింది. క్రిస్ప్ స్వచ్ఛంద సంస్థల సహకారంతో అంగన్వాడీ కేంద్రాల్లో వసతులను మెరుగుపరుస్తూ పిల్లలకు, మహిళలకు మెరుగైన వైద్య సేవలు పౌష్టికాహారం అందించడమే లక్ష్యంగా కృషి చేస్తున్నారు .పశ్చిమ ప్రజల సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వ యంత్రాంగం తో పాటు సెంటర్ ఫర్ రీసెర్చ్ ఇన్ స్కీమ్స్ అండ్ పాలసీస్ (సీ. ఆర్. ఐ. ఎస్. పీ) సోషల్ ఎంపవర్‌మెంట్ అండ్ ఎకనమిక్ డెవలప్మెంట్ సొసైటీ (సీడ్స్) వంటి దేశంలోనే పేరొందిన సంస్థలతో విద్య, ఆరోగ్యం మెరుగుపరచడంపై సమగ్ర అధ్యయనం చేస్తున్నారు. దుర్గమ్మ అనుగ్రహంతో విజయం సాధించిన సుజనా చౌదరి ఇంద్రకీలాద్రి అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించారు దుర్గమ్మ గుడి అభివృద్ధికి విజన్ 2029 కింద 21 కీలక ప్రాజెక్టులకు శ్రీకారం చుట్టారు. ఆలయంలో మల్టీ లెవెల్ పార్కింగ్, ప్రధాన రహదారి విస్తరణ, బస్ టెర్మినల్, భక్తుల గెస్ట్ హౌస్, యాత్రికుల విశ్రాంతిభవనం, అన్నప్రసాదం పోటు, కళ్యాణ మండపం, శుద్ధమైన తాగునీరు అందించేందుకు వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్ వంటి మరెన్నో మౌలిక సదుపాయాల కల్పనకు స్కూల్ ఆఫ్ ప్లానింగ్ ఆర్కిటెక్చర్ ఆఫ్ విజయవాడ వారిచే బృహత్తర ప్రణాళిక రూపొందిస్తున్నారు. అంతేకాకుండా త్వరలో పశ్చిమలో రూ.1033 కోట్లతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు కార్యచరణను రూపొందించారు. వికసిత్ భారత్ లక్ష్యంగా విజన్ 2047 వైపు అడుగులు వేస్తూ ప్రధాని మోడీ , ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సారథ్యంలో పశ్చిమాన్ని ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దడానికి ఎమ్మెల్యే సుజనా చౌదరి అహర్నిశలు శ్రమిస్తున్నారు.శాసనసభలో సైతం సుజనా చౌదరి స్థానిక సమస్యలపైనే కాక..రాజధాని అమరావతి రైతుల సమస్యలపై గళం ఎత్తారు. రాష్ట్ర రాజధాని కోసం భూములిచ్చి త్యాగం చేసిన అమరావతి రైతులకు సత్వర న్యాయం జరగాలన్నారు. అమరావతిని భవిష్యత్తులో కదిలించకుండా బలీయమైన చట్టాన్ని రూపొందించాలని శాసనాభాలో సుజనా చేసిన సూచనలను ఎన్డీయే ప్రభుత్వం అమలు చేసేందుకు సిద్ధమైంది. రాజధాని రైతులకు ఇప్పటివరకు జరిగిన నష్టంపై తక్షణమే ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. గత వైసీపీ హయాంలో వందలాది రోజులపాటు రాజధాని ప్రాంత వాసులు, అక్కడి మహిళలు చేసిన ఉద్యమం తననెంతో కదిలించిందని శాసనసభలో సుజనా చేసిన సుదీర్ఘ ప్రసంగాన్ని రాష్ట్రమంతా ప్రశంసించింది.ఉమ్మడి కృష్ణా జిల్లాను ముంచెత్తిన బుడమేరు వరదల సమయంలో నియోజకవర్గ ప్రజలకు నిత్యావసర వస్తువులు అందించి ఆపద్బాంధవుడిగా నిలిచిన సుజనా..వరదలు ముగిసిన అనంతరం జరిగిన శాసనసభ సమావేశాలలో సైతం భవిష్యత్తులో వరదలు సంభవించకుండా తీసుకోవాల్సిన చర్యల గురించి శాసనసభలో ప్రస్తావించారు. అన్ని ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పనిచేయడంతో పాటు విజయవాడ నగరంలో డ్రైనేజి వ్యవస్థ నిర్వహణలో పాటించాల్సిన చర్యల గురించి శాసనసభలో స్పష్టంగా వివరించారు. ఇన్ని రకాలుగా సేవలు అందించడం సుపరిపాలన గాక ఏమౌతుందని స్థానికులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు

## ప్రజలకు జనవాణి జనసేన భరోసా.



**మచిలీపట్నం జూలై 02(వార్తా ప్రభ)**రాష్ట్ర పార్టీ కార్యాలయం లో జనసేన పార్టీ రాష్ట్ర అధ్యక్షులు, ఉప ముఖ్యమంత్రివర్యులు పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకుమంగళగిరిలో జరుగు జనవాణి జనసేన భరోసా కార్యక్రమంలో బుధవారం ప్రజల నుండి అర్జీలు స్వీకరించిన కృష్ణాజిల్లా మచిలీపట్నంకు చెందిన డిసిఎంఎస్ చైర్మన్ బండి రామకృష్ణ.ఈ సందర్భంగా బండి రామకృష్ణ మాట్లాడుతూ పరిష్కరించదగిన సమస్యలను వెంటనే అధికారులతో చరవాణి ద్వారా మాట్లాడి వెంటనే పరిష్కరించారు. దీర్ఘకాలికంగా ఉన్న సమస్యలపై పలు సూచనలు చేశారు. ఆయా ప్రాంతాల జనసేన ఇన్చార్జిలు పాయింట్ ఆఫ్ కాంటాక్ట్ లకు వారి ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల సమస్యలను ఫోన్ ద్వార తెలియపరుస్తూ వారి సమస్య పరిష్కారానికి కృషి చేయాలని కోరుతూ జనవాణి అర్జిదారులకు జనసేన పార్టీ తరపున భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు గళ్ళాతిమోతి,గడ్డంరాజు, మహమ్మద్ సమీర్ తదితరులు పాల్గొన్నారు

## జూలై 3న జిల్లాలో రాష్ట్ర మహిళా కమిషన్ చైర్మన్ పర్యటన



**ఏలూరు,జులై 02(వార్తా ప్రభ)**రాష్ట్ర మహిళా కమిషన్ చైర్మన్ డాక్టర్ రాయపాటి శైలజ ఈ నెల 3వ తేదీ ఉదయం 11 గంటలకు హనుమాన్ జంక్షన్ చేరుకొని శక్తి సదన్ సందర్శిస్తారు. అనంతరం ఉదయం 11:30కు హనుమాన్ జంక్షన్ నుండి బయలుదేరి ముసునూరు వెళ్తారు. స్థానిక గురుకుల పాఠశాలను పరిశీలిస్తారు. భోజన అనంతరం మధ్యాహ్నం ఒంటిగంటకు ముసునూరు నుంచి బయలుదేరి ఏలూరు చేరుకుని ప్రభుత్వ ఆసుపత్రిలో ఉన్న వన్ స్టాప్ సెంటర్ ను సందర్శిస్తారు. అనంతరం వర్కింగ్ ఉమెన్స్ హాస్టల్ ను సందర్శిస్తారు. మధ్యాహ్నం 3:30 కు దెందులూరు చేరుకుని బాలసదనం సందర్శిస్తారు. అనంతరం సాయంత్రం 4:30కు దెందులూరు నుండి బయలుదేరి బయలుదేరు తాడేపల్లి వెళ్తారు.

## సాటిలేని స్నేహం




విలువైనది స్నేహము
జీవితాన ముఖ్యము
చేయరాదు ద్రోహము
చేసుకోకు దూరము
గుండెకాయ సమమే
పరికింపగ స్నేహమే
బ్రతుకులో దీపమే
త్యాగానికి చిహ్నమే
ఖరీదైన కానుక

సృష్టిలోన స్నేహము
పవిత్రతకు ప్రతీక
చేయొద్దు అపవిత్రము
వెలలేనిది స్నేహము
చేయదోయి మోసము
చూసుకో శ్వాసగా
పెట్టుకో ధ్యాసగా

**గద్వాల సోమన్న,**
9966414580

## గడప గడపనా ప్రభుత్వ ఖ్యాతి చేరవేయడమే లక్ష్యంగా సుపరిపాలనలో తొలి అడుగు

### సుపరిపాలనలో తొలి అడుగు ప్రారంభం సందర్భంగా మంత్రి కొల్లు రవీంద్ర



**మచిలీపట్నం జూలై 02(వార్తా ప్రభ)**చేసిన మంచిని ప్రజలకు చెప్పుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై, పాలకుపై ఉందని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. ఈ మేరకు మచిలీపట్నంలోని సుల్తానానగరంలో "సుపరిపాలనలో తొలి అడుగు" కార్యక్రమం నిర్వహించారు. ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఇంటింటికీ వెళ్లి ప్రచారం నిర్వహించారు. సామాన్యుల వద్దకు వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల గురించి వివరించారు. ప్రత్యేకంగా తల్లికి వందనం పథకం గురించి లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేశారు. చరిత్ర సృష్టించేలా పెన్షన్లను పంపిణీ చేస్తున్నామన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ఒక్కొక్కరికి రూ.4000 పెన్షన్ ఇస్తున్న ఘనత మనదేనన్నారు. ప్రజల నుండి వినతులు స్వీకరించారు. స్థానిక సమస్యలపై వచ్చిన ఫిర్యాదులను అక్కడికక్కడే అధికారుతో సమన్వయం చేసుకుని పరిష్కరిచాలని సూచించారు. కూటమి ప్రభుత్వ సుపరిపాలనకు ఏడాది పూర్తైన సందర్భంగా ప్రభుత్వ విజయాలను ప్రజలకు తెలియజేయడమే లక్ష్యంగా ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టాం. బూత్ స్థాయిలో ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ పనితీరును ప్రజలకు వివరించబోతున్నాం. ప్రభుత్వం చేసిన మంచిని ప్రజలకు తెలియజేయాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉంది. గుంతలమయమైన రోడ్ల నుండి రాష్ట్రానికి విముక్తి కలిగించాం. మచిలీపట్నంలో 205 బూత్ లలోని ప్రతి గడపకు వెళ్తాం. బందరులో 30 వేల మంది పెన్షన్ లబ్దిదారులకు 16 లక్షలు ప్రతి నెలా చెల్లిస్తున్నాం. తల్లికి వందనం పథకాన్ని అర్హులైన ప్రతి బిడ్డకి అందించి చూపించాం. నియోజకవర్గంలో 32 కోట్ల వ్యయంతో 50 కిలోమీటర్ల సిసి రోడ్ల నిర్మాణాలను పూర్తి చేశాం. సుల్తానగరంలో రూ.70 లక్షలతో 1200 మీటర్ల %ఎ% రోడ్లు నిర్మించాం. టిడ్కో ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేసి లబ్ధిదారులకు అందించాం. రైతులకు త్వరలోనే అన్నదాత సుఖీభవ ద్వారా 20వేల రూపాయలు అందిస్తాం. ఉచిత బస్సు పథకాన్ని ఆగస్టు 15 నుంచి అమలు చేయనున్నాం. ఉచిత బస్సుతో ఆటో డ్రైవర్లు నష్టపోకుండా ఆటో డ్రైవర్లకు కూడా ఆర్థిక సాయం చేస్తాం. పోలవరం, అమరావతి పనులు యుద్ధ ప్రాతిపదికన చేపట్టాం. బందరు పోర్టు నిర్మాణాన్ని వచ్చే ఏడాదికి పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకున్నాం. ఇళ్ల స్థలాల పంపిణీ కూడా త్వరలోనే ప్రారంభించబోతున్నాం. ప్రజలకు ఉపాధి అవకాశాలు కల్పించేలా కోపం ప్రభుత్వం ప్రణాళికలు రచిస్తోంది. బంధలలో పోర్టు ఆధారిత పరిశ్రమల ఏర్పాటు లక్ష్యంగా అనేక చర్యలు తీసుకున్నాను. షిప్పింగ్ కంపెనీ, స్టీల్ ఫ్యాక్టరీ ఏర్పాటుకు అనేకమంది ముందుకు వచ్చారు. ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటుకు సహకరించాలని సహకరించాలని రాష్ట్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించాను. ఉద్యోగ ఉపాధికి మచిలీపట్నం కేంద్రంగా మారాలనే తపనతో పని చేస్తున్నాం.

**అంగన్‌వాడీ, ప్రాథమికోన్నత పాఠశాలను పరిశీలించిన మంత్రి :**సుల్తానగరంలోని అంగన్‌వాడీ కేంద్రాన్ని మంత్రి కొల్లు రవీంద్ర పరిశీలించారు. అక్కడి విద్యార్థులతో ముచ్చటించారు. సదుపాయాల గురించి అంగన్‌వాడీ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. 2018లో అంగన్‌వాడీ భవన నిర్మాణం పనులు చేయగా, తర్వాత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని, ఆ భవనాలను పూర్తి చేయాలని కోరగా అధికారులను తక్షణమే అంచనాలు సిద్ధం చేయాలని మంత్రి ఆదేశించారు. వీలైనంత త్వరగా కొత్త భవనాల్లోకి అంగన్‌వాడీ కేంద్రాలను తరలించాలన్నారు. అనంతరం ప్రాథమికోన్నత పాఠశాలను మంత్రి పరిశీలించి.. విద్యార్థులతో మాట్లాడారు. తరగతుల బోధన, ఉపాధ్యాయులు, స్కూల్లో సదుపాయాలు, మధ్యాహ్న భోజనం గురించి అడిగి తెలుసుకున్నారు.

**ప్రజా సమస్యల పట్ల గ్రామ సచివాలయానిదే బాధ్యత :**ప్రజల సమస్యల పరిష్కారంలో గ్రామ, వార్డు సచివాలయ సిబ్బంది పాత్ర అత్యంత కీలకమని మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. సుల్తానగరంలో నిర్వహించిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా గ్రామ సచివాలయాన్ని పరిశీలించారు. గ్రామంలో సంక్షేమ పథకాల లబ్దిదారుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. అదే సమయంలో గ్రామంలో నెలకున్న సమస్యల పట్ల సమాచారం సేకరించారు. డ్రైనేజీ, తాగునీరు, విద్యుత్ లైన్లకు సంబంధించిన సమస్యలను తక్షణమే పరిష్కరించాలన్నారు. సచివాలయ సిబ్బంది ఎంత బాధ్యతగా పని చేస్తే అంత మంచి ఫలితాలు సాకారమవుతాయని మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు.

## ఎన్డీఏ కార్యాలయంలో కూటమి నేతలతో కలిసిఎల్.ఓ.సీ అందజేత



**విజయవాడ పశ్చిమ జూలై 2 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఎమ్మెల్యే సుజనా చౌదరి సౌజన్యంతో మంజూరైన ఎల్.ఓ.సి (లెటర్ ఆఫ్ క్రెడిట్) పత్రాలను బుధవారం భవానిపురం ఎన్డీఏ కార్యాలయంలో టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఎమ్ ఎస్ బేగ్,కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్, బీజేపీ కార్పొరేటర్ బుల్లా విజయ్ కుమార్ కూటమి నేతలతో కలిసి బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. 49 వ డివిజన్ కు చెందిన డీ మల్లీశ్వరి వెన్నెముక సంబంధిత వ్యాధితో బాధపడుతూ ఓ ప్రైవేట్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నారు. తనకి మెరుగైన వైద్యం అందించాలని వైద్యులు తెలుపగా ఎన్డీఏ కార్యాలయంలో వైద్యం సాయం కోసం దరఖాస్తు చేశారు. రూ 4 లక్షల ఎల్ ఓ.సీ పత్రాన్ని వారి కుటుంబ సభ్యులకు అందించారు అదేవిధంగా 37 వ డివిజన్ కు చెందిన గోనుగుంట్ల రమేష్ బాబు ( 61) గాల్ బ్లాడర్ స్టోన్స్ తో బాధపడుతూ మెరుగైన వైద్యం కోసం దరఖాస్తు చేసుకోగా రూ 1 లక్ష 50 వేల ఎల్.ఓ.సీ అందించారు.త్వరితగతిన ఎల్.ఓ.సీ మంజూరు చేసిన ఎమ్మెల్యే సుజనా చౌదరికి బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నేతలు సారేపల్లి రాధాకృష్ణ, కొమర కిరణ్,అజీజ్, బ్రహ్మారెడ్డీ, భాను, గడ్డిపాటి కిరణ్, సుజనా మిత్రా కోఆర్డినేటర్ సుహాసిని తదితరులు పాల్గొన్నారు.

## సీసీఆర్సీ కార్డులపై రైతులకు అవగాహన





**చేజర్ల జులై 02 (వార్తాప్రభ)** మండలంలో నాగుల వెల్లటూరు నెర్నూర్ గ్రామాలలో పొలం పిలుస్తుంది. కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో పి.హిమబిందు మాట్లాడుతూ ఎరువుల యాజమాన్యం కలుపు నివారణ చర్యలు గురించి రైతులకు అవగాహన కల్పించారు.అదేవిధంగా కౌలు రైతులు సాగు చేస్తున్న పంట లు కు తప్పనిసరిగా సిసిఆర్సి కార్డులు పొందాలని చూసించారు.సిసిఆర్సి కార్డుకు ఒక ఫోటో ఆధార్ కార్డు తీసుకొని విఆర్ఓ ని సంప్రదించి కార్డులు పొందవలసిన చెప్పారు.ఈ కార్యక్రమంలో సోమశిల ప్రాజెక్టు చైర్మన్ వేలూరు కేశవ చౌదరి మరియు నాగుల వెల్లటూరు సర్పంచ్ ఎస్.కే మస్తాన్ వైస్ చైర్మన్ తాలూరి వెంకట కృష్ణయ్య మరియు ఏఈఓ సుజాత వివిఎలు ఇమ్రాన్ ఖాన్ మరియు రైతులు పాల్గొన్నారు.

## రెడ్డిగూడెంలో ఉపాధి హామీపై అవగాహన ర్యాలీ,



**రెడ్డిగూడెం జులై 02(వార్తా ప్రభ)**మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పై సామాజిక తనిఖీ అవగాహన ర్యాలీ రెడ్డిగూడెం ప్రధాన వీధిలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి నాయకుడు ముప్పిడి నాగేశ్వర రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ పథకానికి కూటమి ప్రభుత్వం అందిస్తున్న మద్దతును, పెరిగిన వేతనాలు, మౌలిక సదుపాయాలను వివరించారు."ఈ పథకం పేదల బతుకులో వెలుగు పంచుతోంది," అని నాగేశ్వర రెడ్డి అన్నారు.ఈ కార్యక్రమంలో పలువురు మహిళలు, యువత, ఉపాధి పనివారు ర్యాలీలో పాల్గొని పెద్దఎత్తున చైతన్యాన్ని చాటారు.

## జిల్లా కలెక్టర్ ను మర్యాదపరంగా కలిసిన ఇంటర్మీడియట్ అధికారి



**మచిలీపట్నం జులై 02(వార్తా ప్రభ)**మచిలీపట్నం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో బుధవారం ఇంటర్మీడియట్ అధికారిని సరళ దేవి జిల్లా కలెక్టర్ ను బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లాలో ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ పై జిల్లా కలెక్టర్ ఆరా తీశారు. విద్యార్థి విద్యార్థుల్లో ఇంటర్మీడియట్ స్థాయిలో పటిష్టంగా పునాదులు వేయాలని రానున్న పరీక్షలో గత సంవత్సరం కంటే మెరుగైన ఫలితాలు సాధించాలని ఆశాభావం వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా కృష్ణాజిల్లా గత సంవత్సరం కంటే మెరుగైన స్థానంలో ఉండాలని తెలిపారు.


## విద్యతోపాటు సమాజం పై అవగాహన పెంచుకోండి -ఎస్ఐ రాజు

**జగ్గయ్యపేట జులై 2 (వార్తప్రభ)** తోర్రగుంటపాలెం గ్రామంలోని జిల్లా పరిషత్ పాఠశాలలోని విద్యార్థులకు జగ్గయ్యపేట పట్టణ సబ్ ఇన్స్పెక్టర్ జి. రాజు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయుల బోధనలను సక్రమంగా విని అధ్యయనం చేయటంతో మంచి ఫలితాలు సాధించవచ్చని అన్నారు. గుడ్ టచ్ మరియు బ్యాడ్ టచ్ అనే విషయాలపై విద్యార్థినులకు వివరించారు. పాఠశాలకు వచ్చి వెళ్లే సమయాలలో యువకులు విద్యార్థుల పట్ల అమర్యాదగా ప్రవర్తిస్తే వెంటనే ఉపాధ్యాయుల ద్వారా పోలీస్ స్టేషన్కు సమాచారం ఇవ్వాలని సూచించారు. ఇళ్ల వద్ద కూడా ఇబ్బందికర పరిస్థితులు ఉన్నట్లయితే అలాంటి వాటిని కూడా పోలీసు కు తెలియజేసి పరిష్కరించుకోవాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలలో మంచి ఉన్నత విద్యను అభ్యసించి ఉపాధ్యాయులుగా రావటం జరుగుతుందని అలాంటి వారి ఆధ్వర్యంలో శిక్షణ పొందటం వలన విద్యార్థులందరూ ఉన్నతమైన ఉద్యోగాలను సాధించవచ్చు అని, తాను కూడా గురువుల సూచనలతోనే ప్రభుత్వ ఉద్యోగాన్ని సాధించుకోగలిగానని అన్నారు. ఉపాధ్యాయులు మందలించటం వలన విద్యార్థులు అవమానకరంగా భావించవద్దని వారి మాటలు మీయొక్క భవిష్యత్తు తీర్చిదిద్దేందుకైనని అర్థం చేసుకోవాలని కోరారు. నేటి పరిస్థితులలో కొందరు విద్యార్థులు చెడు నడత వైపు పయనిస్తూ ఉపాధ్యాయులపై విచక్షణారహితంగా ప్రవర్తిస్తున్న సంఘటనలు సోషల్ మీడియా ద్వారా తెలుస్తున్నాయని అలాంటి వారిపై తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. వారితోపాటు అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్ హనుమయ్య తదితరులు పాల్గొన్నారు.



## సుమారు రూ, 8.50,లక్షలతో నిర్మించిన వాటర్ ప్లాంటు, బస్ షెల్టర్ ప్రారంభించిన మంత్రి కొలుసు పార్థసారధి

### -ప్రైవేటు వ్యక్తులు దాతల సహకారంతో రాష్ట్రం మరింత అభివృద్ధి



**నూజివీడు,జూలై 2 (వార్తాప్రభ) :** ప్రజా సేవలో కార్పొరేట్ సంస్థలు,ప్రైవేట్ వ్యక్తుల భాగస్వాములు కావడం అభినందనీయమని రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌరసంబంధ శాఖా మంత్రి కొలుసు పార్థసారధి అన్నారు. బుధవారం నూజివీడు మండలం పల్లెర్లమూడి గ్రామంలో సుపరిపాలన లో తొలిఅడుగు ఇంటింటికి తెలుగు దేశం కార్యక్రమంలో భాగంగా గ్రామ తెలుగుదేశం నాయకులు డి. కృష్ణమోహన్ దవులూరి ఫౌండేషన్ ద్వారా రూ.8.50 లక్షలతో నిర్మించిన బస్ షెల్టర్, మంచినీటి ప్లాంటును మంత్రి కొలుసు పార్థసారధి ప్రారంభించారు. గ్రామంలో త్రాగునీరు కోసం ప్రజలు ఇబ్బంది పడుతున్నారని తెలిసి కృష్ణ మోహన్ తమ ఫౌండేషన్ ద్వారా రూ,8.50 లక్షల రూపాయలతో నిర్మించిన త్రాగునీటి ప్లాంటు, గ్రామ ప్రజలకు, పంచాయతీకి నేటి నుండి త్రాగునీరు నామ మాత్రపు రుసుముకు అందజేయనున్నారు. ఈ సందర్భంగా మంత్రి పార్థసారథి మాట్లాడుతూ గ్రామానికి చెందిన కృష్ణ మోహన్ రూ,8.50, లక్షల రూపాయలు విలువ చేసే త్రాగునీటి ప్లాంటు, మరియు బస్ షెల్టర్, నిర్మించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు, గ్రామ ప్రజల ఆరోగ్యం కోసం వాటర్ ప్లాంటు నిర్మించారన్నారు ఇది వారి ధాతృతత్వానికి నిదర్శనమన్నారు. సమాజంలో ఆర్థికంగా ఎదిగిన వ్యక్తులు సమాజాభివృద్ధిలో భాగస్వాములు కావడం నిజంగా అభినందించదగిన విషయమన్నారు. ఇలాంటి దాతృత్వం కలిగిన వ్యక్తులు ఇంకా ముందుకు వచ్చి రాష్ట్ర అభివృద్ధికి సహకరించాలన్నారు. కార్యాక్రమంలో దవులూరి కృష్ణమోహన్, కాపా శ్రీను, జి,మధు, వాసు,వి, భాస్కర్, తహశీల్దార్, మండల ఆధికారులు, తెలుగుదేశం కూటమి నాయకులు ప్రభృతుబీలు పాల్గొన్నారు. .


## పిల్లలకు క్రమం తప్పకుండా టీకాలను తప్పనిసరిగా వేయాలి-డాక్టర్ యం.సుహాసిని

### ● జి.కొండూరు పి హెచ్ సి ని తనిఖీ చేసిన జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి



**కొండూరు,జూలై 2 (వార్తాప్రభ) :** ప్రతి పిల్లవానికి పుట్టినది మొదలు 24 నెలలు వచ్చే వరకు క్రమం తప్పకుండా అన్ని రకాల టీకాలను తప్పనిసరిగా వేయాలని ఎన్టీఆర్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ యం.సుహాసిని వైద్యాధికారులను ఆదేశించారు. సాధారణ తనిఖీలలో భాగంగా సుహాసిని జి.కొండూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ను బుధవారం సందర్శించారు.ఈ సందర్భంగా ఆమె ఆసుపత్రి సిబ్బంది హాజరును పరిశీలించారు. ఓపి,మందుల రిజిస్టర్ లను తనిఖీ చేశారు. అనంతరం గ్రామ సచివాలయం-1 నందు నిర్వహిస్తున్న టీకాల కార్యక్రమాన్ని స్థానిక వైద్య అధికారిణి కె.ప్రసన్న రాణి తో కలిసి పరిశీలించారు.డ్రాప్అవుట్స్ ఉండకూడదని సూచించారు. డ్రాప్ అవుట్స్ నివారించుటకు ప్రతి ఆశ మరియు ఏఎన్ఎం తన పరిధిలోని శిశువుల యొక్క డ్యూ లిస్ట్ తప్పనిసరిగా ప్రతి సెషన్ నకు రూపొందించి, శిశువులు అందరూ లబ్ధి పొందే విధంగా ప్రోత్సహించాలన్నారు.ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం,ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## మోపిదేవి సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారిని దర్శించుకున్న శ్రీ సమర్ధ గురు సాయి సుందర మహారాజ్ స్వామిజీ



**మోపిదేవి/అవనిగడ్డ,జూలై 2 (వార్తాప్రభ) :** కృష్ణాజిల్లా, మోపిదేవి మండలం, మోపిదేవి గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ వల్లీ దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారిని విజయనగరం జిల్లా, గుర్ల మండలం, గొర్లె పేటకు చెందిన శ్రీ సమర్ధ గురుసాయి సుందర మహారాజ్ స్వామీజీ దర్శించుకున్నారు.బుధవారం స్వామివారి దర్శనానికి ఆలయానికి వచ్చిన స్వామీజీకి దేవస్థానం ఆలయ సూపరెంటెంట్ అచ్యుత మధుసూదన్ రావు , వేద పండితులు, అర్చక స్వాములు, ఆలయ సిబ్బంది ఆలయమర్యాదలతో స్వాగతం పలికారు ముందుగా స్వామీజీ నాగ పుట్టలో పాలు పోసి మొక్కుబడ్లు చెల్లించుకున్నారు. అనంతరం ఆలయంలో కొలువైన శ్రీవల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు వేద పండితులు దేవస్థానం ఆలయ సూపర్డెంట్ అచ్యుత మధుసూదన్ రావు శ్రీ సమర్ధ గురుసాయి సుందర మహారాజ్ స్వామీజీ శ్రీ స్వామి వారి చిత్రపటాన్ని ప్రసాదాన్ని అందజేశారు.



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పంపిణి చేయుచున్న ఎన్టీఆర్ భరోసా పింఛను పంపిణి కార్యక్రమాన్ని గుడివాడ 36వ వార్డు నాగవరప్పాడు నందు శాసన సభ్యులు వెనిగండ్ల రాము మరియు మాజీ శాసన సభ్యులు రావి వెంకటేశ్వరావు ల పిలుపు మేరకు మచిలీపట్నం పార్లమెంటరీ నియోజకవర్గ వైస్ ప్రెసిడెంట్ మెరుగుమాల బ్రహ్మయ్య, దాసరి సురేష్, అడ్మిన్ సెక్రటరీ ప్రసన్నవల్లి తో కలిసి పింఛను పంపిణి చేయడం జరిగింది.

-గుడివాడ,జూలై 2 (వార్తాప్రభ) :

# కూటమి రాకతో రాష్ట్రం ప్రగతి బాట : ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

### ● 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే రాము..

### ● ఇంటింటికి తిరుగుతూ.. ఏడాది పాలనలో ప్రభుత్వం చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరించిన ఎమ్మెల్యే..





**గుడివాడ,జూలై 2 (వార్తాప్రభ) :** వైకాపా అయిదేళ్ల పాలనలో అధోగతి పాలైన రాష్ట్రం.. కూటమి పాలనతో తిరిగి ప్రగతి బాట పట్టిందని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పేర్కొన్నారు. పట్టణంలో సుపరిపాలనకు తొలి అడుగు కార్యక్రమాన్ని ఎమ్మెల్యే రాము బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా పార్టీ నేతలతో కలిసి పట్టణంలోని మూడో వార్డులో ఎమ్మెల్యే రాము విస్తృతంగా పర్యటించారు. వార్డులో ఇంటింటికి తిరుగుతూ ఏడాది కాలంలో ప్రభుత్వం చేసిన అభివృద్ధిని వివరిస్తూ, ప్రభుత్వం చేసిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల కరపత్రాలను ప్రజలకు అందచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏడాది కాలంలోనే ప్రజల మన్ననలను చూరగొందని అన్నారు. ఏడాది కాలంలో కూటమి ప్రభుత్వం పింఛన్ల పెంపు, అన్నక్యాంటీన్ల పునరుద్ధరణ, ఉచిత గ్యాస్ సిలిండర్లు, తల్లికి వందనం తదితర పథకాలను అమలు చేసిందన్నారు. అలాగే ఏడాదికాలంగా నియోజకవర్గంలోని గ్రామాల్లో, వార్డుల్లో డ్రైన్లు, తాగునీటి సమస్యను మెరుగుపర్చేందుకు కృషి చేస్తున్నామన్నారు. ప్రజల నుండి వచ్చిన సమస్యలను ప్రాధాన్యతాక్రమంలో దశల వారీ పరిష్కారానికి చర్యలు చేపట్టినట్లు ఎమ్మెల్యే రాము చెప్పారు. ఏపీ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు, ఎన్టీఆర్ స్టేడియం కమిటీ వైస్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, గుడివాడ టిడిపి అధ్యక్షుడు దింట్యాల రాంబాబు, రూరల్ మండల అధ్యక్షుడు వాసే మురళీ, మార్కెట్ యార్డ్ చైర్మన్లు చాట్రగడ్డ రవి కుమార్, పొట్లూరి రవి, సీనియర్ టిడిపి నాయకులు పిన్నమనేని బాబ్జి, లింగం ప్రసాద్, చేకూరు జగన్మోహన్రావు, మాజీ కౌన్సిలర్ అడుసుమిల్లి శ్రీనివాసరావు, ఏపీ ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ గోకవరపు సునీల్, పార్టీ నాయకులు పంద్రాజు సాంబయ్య, పోలాసి ఉమ్మయ్య, తెలుగు మహిళా అధ్యక్షురాలు యార్లగడ్డ సుధారాణి, సిరిపురపు తులసీ రాణి, కొల్లు రమ్య, పలువురు టిడిపి నాయకులు, స్థానిక వార్డు పెద్దలు, తదితరులు సమావేశం మరియు ఇంటింటి ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు.

**'సుపరిపాలనలో తొలి అడుగు' ఇంటింటి ప్రచారంపై.. నియోజకవర్గ పార్టీ నేతలకు దిశా నిర్దేశం చేసిన ఎమ్మెల్యే రాము.. :** తొలుత ఉదయం టిడిపి కార్యాలయం ప్రజా వేదికలో నియోజకవర్గంలో 'సుపరిపాలనలో తొలి అడుగు' ఇంటింటి ప్రచారం నిర్వహణపై పార్టీ నాయకులతో ఎమ్మెల్యే రాము ముఖ్య సమావేశం నిర్వహించి.. దిశా నిర్దేశం చేశారు.

## పేద విద్యార్థులకు టెక్ట్స్ & నోట్ బుక్స్, స్టేషనరీ వితరణ..





**గుడివాడ,జూలై 2 (వార్తాప్రభ) :** బుధవారం శ్రీకృష్ణ యాదవ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు పుట్టి హరి కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో ఎల్.ఐ.సి. ఏజెంట్ కేసంశెట్టి అజయ్ కుమార్ సహకారంతో స్థానిక జగన్నాథపురం లోని మునిసిపల్ ప్రాథమిక స్కూల్లో విద్యార్థిని విద్యార్థులకు నోటు పుస్తకములు, స్టేషనరీ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ ఫేమస్ టైలర్ బత్తుల ప్రసాద్, బొగ్గరపు తిరుపతయ్య, జాజుల తాతారావు, అత్తులూరి బాలాజీ, స్కూల్ హెచ్ఎం శ్రీలక్ష్మి, కంతేటి హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

**పట్టణ వైశ్య సంఘం ఆధ్వర్యంలో.. :** పట్టణ వైశ్య సంఘం గుడివాడ అధ్యక్షులు జవ్వాజి గంగరాజు ఆధ్వర్యంలో బొగ్గరపు తిరుపతయ్య గారి 73వ పుట్టినరోజు సందర్భంగా వారి వితరణతో పదవ తరగతి చదువుతున్న పేద విద్యార్థి ఊటుకూరి వీరభద్రరావు కు టెస్ట్ బుక్స్, గైడ్స్, నోటు పుస్తకాలు పంపిణీ కార్యక్రమం జరిగినది. ఈ కార్యక్రమంలో చిన్నం గంగాధరరావు, గాదె మోహన్ బాబు, కంకిపాటి శ్రీమన్నారాయణ, సముద్రాల వెంకట జగ్గారావు, దండమూడి సీతారామస్వామి, బచ్చు రాధాకృష్ణ, మెరుగుమాల బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఏఎన్నార్ కళాశాలలో పెట్టుబడుల మీద అవగాహన సదస్సు



**గుడివాడ,జూలై 2 (వార్తాప్రభ) :** స్థానిక అక్కినేని నాగేశ్వరరావు కళాశాలలో ఎం.బి.ఎ. డిపార్టుమెంటు ఆధ్వర్యంలో పెట్టుబడుల అనే అంశం మీద అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉపన్యాసకులుగా విచ్చేసిన ట్రైనర్ నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ డాక్టర్ ఎస్.శ్రీనివాసరావు మాట్లాడుతూ తెలివైన పెట్టుబడి దారులు ఏ ఏ రంగాలలో పెట్టుబడి పెట్టాలి మరియు తక్కువ పెట్టుబడితో ఎక్కువ ఆదాయాన్ని ఎలా పొందాలో తెలియజేసారు. నేటి యువత పెట్టుబడి రంగములో ప్రాముఖ్యత సాధించాలని మరియు మన రాష్ట్ర అభివృద్ధికి సహాయపడాలని పేర్కొన్నారు. ప్రస్తుత కాలములో పెట్టుబడితో పాటు వ్యాపారం చేయడం చాలా సులభ తరమని, ఎవరికైతే సృజనాత్మక మరియు ఆవిష్కరణ ఆలోచనలు ఉంటాయో వారికి పెట్టుబడి మరియు వ్యాపారం మొదలు పెట్టడం కోసం ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ ఫైనాన్సు కార్పొరేషన్ (ఎ.పి.ఎస్.యఫ్.సి), డిస్ట్రిక్ట్ ఇండస్ట్రీ కార్పొరేషన్ (డి.ఐ.సి.), నేషనల్ బ్యాంకు ఫర్ అగ్రికల్చర్ అండ్ రూరల్ డెవలప్మెంట్ (నాబార్డ్) ఇలా అనేక రాష్ట్ర మరియు కేంద్ర ప్రభుత్వ సంస్థలు ఆర్థిక సాయం అందజేస్తున్నాయని తెలియజేసారు. అలాగే వ్యాపారం యొక్క వీక్షణ, వ్యాపారంలో ఎదుర్కొనే రిస్క్, డబ్బు సేకరణ గురించి ప్రాథమిక సత్యాలు, ప్రైవేటు కోణం పెట్టుబడి, రుణ మూలాలు మరియు వెంచెర్ కాపిటల్ జాబితా గురించి క్లుప్తంగా వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.జె.ఎస్. కుమార్, కళాశాల ప్రెసిడెంట్ ఎల్.ఆర్.కె. ప్రసాద్, కళాశాల సెక్రటరీ అండ్ కరెస్పాండంట్ కె.ఎస్. అప్పారావు, వైస్ ప్రిన్సిపాల్ బి.ఎస్.ఎస్. పద్మజ, ఎం.బి.ఎ. డిపార్టుమెంటు విభాగాధిపతి డాక్టర్ ఎం.బి. సువర్చల, ఎం.బి.ఎ. అధ్యాపకులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## యాస్పి రేషనల్ బ్లాక్ ప్రోగ్రాం



**పెనుగంచిప్రోలు,జూలై 2 (వార్తాప్రభ) :** యాస్పిరేషనల్ బ్లాక్ ప్రోగ్రాం లో భాగంగా బుధవారం సిడిపిఓ సరళ ఆదేశాల మేరకు యాస్పి రేషనల్ బ్లాక్ కో ఆర్డినేటర్ మైహన్ సందీప్ పెనుగంచిప్రోలు మండలం యాస్పిరేషనల్ టూ ఇస్పిరేషన్ బాటలో పోషణ ట్రాకర్ యాప్ లో వర్క 100 ?కంప్లీట్ చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ సరళ మాట్లాడుతూ యాస్పిరేషనల్ బ్లాక్ ఇది ఒక చాలెంజింగ్ ప్రోగ్రామ్ అని అందరూ పని ప్రాధాన్యత వంద శాతం పూర్తి చేయాలని తెలియ జేయుటమైనది. ఈ కార్యక్రమంలో గ్రేడ్ 1 సూపర్ వైజర్ ఉషారాణి మరియు పెనుగంచిప్రోలు మండలం లోని యాస్పిరేషనల్ బ్లాక్ సెంటర్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## మరోమారు స్కూల్, కాలేజీ బస్సులను తనిఖీ చేసిన వెస్ట్ డివిజన్ ట్రాఫిక్ పోలీసులు




**విజయవాడ పశ్చిమ,జూలై 2 (వార్తాప్రభ) :** విజయవాడ నగరంలో వెస్ట్ డివిజన్ ట్రాఫిక్ పోలీసులు బుధవారం మరోమారు స్కూల్, కాలేజీ బస్సులను తనిఖీ చేశారు. ఇటీవలే ఇలాంటి బస్సులను అకస్మాత్తుగా తనిఖీ చేసిన ట్రాఫిక్ పోలీసులు పాఠశాలలు, కళాశాలల యజమానులు గుండెల్లో రైళ్లు పరిగెత్తించన విషయం తెల్సిందే. ఎన్టీఆర్ పోలీస్ కమిషనరేట్ కమిషనర్ రాజశేఖర్ బాబు ఆదేశాల మేరకు, ట్రాఫిక్ ఏ డి సి పి ప్రసన్న కుమార్ ఉత్తర్వుల మేరకు, వన్ ట్రాఫిక్ ఏసిపి సూచన ప్రకారం వన్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కేబీఎన్ కాలేజ్, పొట్టి శ్రీరాములు ఇంజనీరింగ్ కాలేజ్, ఎంఎస్ఆర్ పబ్లిక్ స్కూల్ తదితర యాజమాన్యానికి సంబంధించిన విద్యార్థులను తరలించే స్కూలు మరియు కాలేజీ బస్సులు వాటి యొక్క ఫిట్నెస్ ,ఇన్సూరెన్స్, డ్రైవర్ యొక్క లైసెన్సు, పొల్యూషన్ మరియు సదరు వాహనం యొక్క ప్రస్తుత పరిస్థితి,ఆయా బస్సులోనే ఎమర్జెన్సీ ఎగ్జిట్, ఫస్ట్ ఎయిడ్ ఎక్విప్మెంట్ మైంటైన్ చేస్తున్నారా లేదా అనే అంశంపై తనిఖీ చేశారు. అలాగే వాహనాలు నడిపేటప్పుడు డ్రైవర్ తీసుకునే జాగ్రత్తల గురించి కూడా పరిశీలించారు.ఈ యొక్క కార్యక్రమంలో వన్ ట్రాఫిక్ సిఐ ఉమామహేశ్వర రావు, ఎస్సై శ్రీధర్, సిబ్బంది పాల్గొన్నారు.

## ఏఎస్పేటలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం



**అనుమసముద్రంపేట,జూలై 2 (వార్తాప్రభ) :** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పి లుపు మేరకు రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ఆదేశాలు తో మండల కేంద్రమైన ఏఎస్ పేట లో సుపరిపాలన తొలిఅడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు ఏఎస్ పేట మండల టిడిపి కన్వీనర్ అబ్బూరి రమేష్ నాయుడు ఏఎస్ పేట సర్పంచ్ షేక్ తాజ్ ఉనీసా జిలాని భాష ఆధ్వర్యంలో స్థానిక ఎస్టి కాలనీ బస్టాండ్ సెంటర్లో సుపరిపాలనలో తొలి అడుగులు భాగంగా ఇంటింటా తిరిగి మొదటి సంవత్సరంలో అందజేసిన సంక్షేమం అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూ కరపత్రాలను అందజేశారు ఈ కార్యక్రమంలో యూనిట్ క్లస్టర్ ఇంచార్జ్ దేవరాల హజరతయ్యా నాయకులు అనిల్ కుమార్ టిటిడిపి అధ్యక్షులు షాను నీలం గోవిందయ్య సురేష్ వివిధ గ్రామాల టిడిపి నాయకులు కార్యకర్తలుతదితరులు పాల్గొన్నారు.

## రోటరీ క్లబ్ ఆఫ్ గుడివాడ వారి ఆధ్వర్యంలో స్టేషనరీ ఐటమ్స్ పంపిణి..




**గుడివాడ,జూలై 2 (వార్తాప్రభ) :** ఈ రోజు అనగా 02-07-2025న రోటరీ క్లబ్ ఆఫ్ గుడివాడ వారి ఆధ్వర్యంలో భవిత ఫిజికల్లీ చాలెంజ్డ్ 20మంది పిల్లలకు షుమారు రూ. 3000/- ఖరీదు చేసే విసబుల్ ఇంగ్లీష్, తెలుగు అక్షరామాల, లెక్కల పట్టికలు మొదలగు చార్ట్స్ ఇవ్వటం జరిగింది. వీటి వలన ఆ పిల్లలకు చాలా ఉపయోగకరం. ఈ కార్యక్రమంలో స్కూల్ అసిస్టెంట్ షేక్ ఫాజిల మరియు సిబ్బంది, మన రొటేరియన్స్ ప్రెసిడెంట్ రొటేరియన్ యలమంచిలి నాగేశ్వరరావు, సెక్రటరీ రొటేరియన్ గుళ్ళపల్లి కిరణ్ బాబు, అసిస్టెంట్ గవర్నర్ రొటేరియన్ ముళ్ళపూడి రమణ మూర్తి, ఎగ్జిక్యూటివ్ సెక్రటరీ రొటేరియన్ గండు నరేష్, పాస్ట్ ప్రెసిడెంట్స్ రొటేరియన్ యలమంచిలి రెడ్డియ్య చౌదరీ, రొటేరియన్ అడుసుమిల్లి సుబ్రహ్మణ్యేశ్వరరావు రొటేరియన్ ఆడుసుమిల్లి జనార్ధన్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## మైనర్లకు వాహనాలు ఇవ్వొద్దు : డీఎస్పీ



కౌన్సిలింగ్ నిర్వహిస్తున్న డీఎస్పీ ధీరజ్ వినీల్

**గుడివాడ,జూలై 2 (వార్తాప్రభ) :** మైనార్లకు వాహనాలు ఇవ్వొద్దని, ఈ విషయంలో తల్లిదండ్రులు, కాలేజీ యాజమాన్యాలు పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవని గుడివాడ డీఎస్పీ ధీరజ్ వినీల్ హెచ్చరించారు. పట్టణంలో మంగళవారం సాయంత్రం తనిఖీలు నిర్వహించారు. మైనర్లు నడుపుతున్న బైక్లను స్వాధీనం చేసుకుని వారి తల్లిదండ్రులను పోలీస్ స్టేషన్కు పిలిపించి కౌన్సిలింగ్ ఇచ్చారు. జరుగుతున్న ప్రమాదంలో మైనర్లు మృతి చెందిన విషయాన్ని దృష్టిలో పెట్లుకుని పోలీసులు గుడివాడలో ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో సీఐ లు, ట్రాఫిక్ ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నేడు గుడివాడలో సిపిఐ నియోజవర్గ 13వ మహాసభ

### -సిపిఐ నియోజవర్గ కార్యదర్శి గూడపాటి




**గుడివాడ,జూలై 2 (వార్తాప్రభ) :** గురువారం గుడివాడలో సిపిఐ గుడివాడ నియోజకవర్గ 13వ మహాసభను నిర్వహిస్తునట్లు నియోజవర్గ కార్యదర్శి గూడపాటి ప్రకాష్బాబు తెలిపారు. బుధవారం స్థానిక సిపిఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్లు సమావేశంలో అయన మాట్లాడుతూ సిపిఐ నియోజవర్గ 13వ మహాసభను స్థానిక గుడివాడ క్లబ్ రోడ్లోని విడిది ఫంక్షన్ హాల్లో గురువారం ఉదయం 10గం॥ లకు మహాసభను నిర్వహిస్తునట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి పార్టీ సభ్యులు, యూనియన్ నాయకులు, ప్రజాసంఘాలు, అభిమానులు, అభ్యుదయవాదులు ఈ మహాసభలో పాల్గొనిజయప్రదం చేయలన్నారు.

## ఏడాది పాలనలో అభివృద్ధి లక్ష్యంగా అడుగులు, విస్తృతంగా సంక్షేమ పథకాల అమలు

### ● సుపరిపాలనకు తొలి అడుగు కార్యక్రమంలో దేశం నేతల ఇంటింటి ప్రచారం ప్రారంభం



**హనుమాన్ జంక్షన్, జూలై 2 (వార్తాప్రభ) :** గత సంవత్సర కాలంలో ప్రజలు మెచ్చే పాలన అందించినట్లు తెలుగు దేశం పార్టీ నాయకులు ఇంటింటి ప్రచారంలో తెలిపారు. సుపరిపాలనకు తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా బుదవారం బాపులపాడు మండలంలోని బిళ్ళనపల్లి, కొత్తపల్లి గ్రామాల్లో నేతలు ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ ఏడాది కాలంలో ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు సంక్షేమ పథకాల అమలు తదితర అంశాలను ప్రజలకు వివరిస్తూ ఇంటింటికి కరపత్రాలను అందించారు. ఈ కార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ నాయకులు దయాల రాజేశ్వరరావు, మూల్పూరి సాయి కళ్యాణి, వేగిరెడ్డి పాపారావు, ఆళ్ళ గోపాల కృష్ణ, గుందపనేని ఉమా వరప్రసాద్, చిన్నాల చిన్నా తదితరులు పాల్గొన్నారు.



ఈరోజు ది 1-7-2025 వ తేదీ మంగళవారం ఉదయం 10 గంటలకు తారకరామా వాకర్స్ క్లబ్ గుడివాడ అధ్యక్షులు మెరుగు మాల బ్రహ్మయ్య ఆధ్వర్యంలో డాక్టర్స్ డే మరియు చార్టెడ్ అకౌంటెంట్స్ డే సందర్భంగా డా. పొట్లూరి వంశీ, డా. పెరుమాళ్ళ కేశవరావు, డా. గవిరినేని రజిని, గవిరినేని బాబు శ్రీకర్, పి ఎల్ వి సుబ్రహ్మణ్యంలను ఘనంగా సత్కరించు కార్యక్రమం జరిగినది. ఈ కార్యక్రమంలో 204 జిల్లా గవర్నర్ సనకా సుబ్బారావు, జిల్లా కార్యదర్శి చిన్నం గంగాధరరావు, జవ్వాజి గంగరాజు, సముద్రాల వెంకట జగ్గారావు, కొల్లిపర సాయి సుబ్రహ్మణ్యం, కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

-గుడివాడ,జూలై 2 (వార్తాప్రభ) :












# మట్టి చేరి......రూపు మారి....!

## మట్టి ట్రాక్టర్లతో బురదగా మారిన ఆర్ అండ్ బి, సిసి రోడ్లు

**జి.కొండూరు,జూలై 2 (వార్తాప్రభ) :** ఇవి మట్టి రహదారులు అనుకుంటున్నారా...కాదండీ...అవి ఆర్ అండ్ బి రహదారులే.ఇది ప్రకృతి చేసిన తప్పు కానేకాదు. మట్టి వ్యాపారుల తప్పు.పట్టించుకోని సంబంధిత శాఖ అధికారుల తప్పు.ఇటీవల పలు గ్రామాలలో చేలల్లో మెరక పేరుతో చెరువుల నుంచి పెద్ద ఎత్తున మట్టి ట్రాక్టర్లు రాకపోకలు జరిగాయి. అధికారుల పర్యవేక్షణ లేమితో ట్రాక్టర్ యజమా నులు, డ్రైవర్లు నిబంధనలకు విరుద్ధంగా అధిక లోడుతో మట్టిని తరలించారు.మట్టి రవాణా చేస్తున్న ట్రాక్టర్ల ట్రక్ వెనుక డోర్లు లేకపోవడంతో మట్టి తరలించేటప్పుడు మట్టి సుద్దలు ఆర్అండ్బి, సిసి రోడ్లు మీద పడి పేరుకుపోవడం తో అవి మట్టి రోడ్లుగా మారాయి. చిన్నపాటి వర్షానికే ఆర్అండ్బి రహదారి బురద రోడ్డులా మారి ప్రయాణానికి వీలు లేకుండా తయారయ్యా యి.ఈ రహదారిపై వాహనదారులు తీవ్ర అవస్థలు పడుతున్నారు.ద్విచక్ర వాహనదారులైతే నరకయా తన పడుతున్నారు.

# పాకీజాకు పవన్ కళ్యాణ్ ఆర్థిక సాయం



**అమరావతి,జూలై 2 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నటి పాకీజాకు రెండు లక్షలు ఆర్థిక సాయం చేశారు. కష్టాల్లో వున్నాను ఆదుకోమంటూ రెండు రోజుల క్రితం ఆమె వీడియో చేసి సోషల్ మీడియాలో విడుదల చేశారు. ఆమె నిన్న మంగళగిరి వచ్చి జనసేన కార్యాలయంలో ఆ వీడియో చూపించారు. కార్యాలయ ప్రతినిధులు ఆ వీడియోను పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకు వెళ్లారు. ఇవాళ ఆమెను మళ్ళీ పార్టీ కార్యాలయానికి ఆహ్వానించి వ్యక్తిగతంగా రెండు లక్షల ఆర్థిక సహకారం అందించారు.పవన్ కళ్యాణ్ తరఫున ఎమ్మెల్సీ పి.హరి ప్రసాద్, గన్నవరం ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ కలసి పాకీజాకు అందించారు. ఆమె కంట తడిపెట్టారు. సార్ ఉంటే ఒక్కసారి పాదాభివందనం చేసుకుంటానంటూ కన్నీళ్లు పెట్టుకున్నారు. తమిళనాడులో ఉంటున్న ఆమె రెండేళ్ల క్రితం ఇలాగే ఒక టివిలో ఇంటర్వ్యూ ఇస్తూ తన కష్టాలను చెప్పుకుంది. అప్పుడు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తో పాటు కొందరు సినీ ప్రముఖులు స్పందించి కొంత ఆర్థిక సహకారం అందించారు. మళ్ళీ ఇప్పుడు చేసిన విజ్ఞప్తి కి పవన్ కళ్యాణ్ స్పందించారు. నిజానికి ఆమె ఉండేది తమిళనాడులో ఆమె ఆధార్ కార్డు కూడా అక్కడే ఉంది. చేసింది కూడా చాలా తక్కువ సినిమాలే. ఆమె కన్నా ఇబ్బందుల్లో వున్న నటులు ఇక్కడ రెండు రాష్ట్రాల్లో చాలామంది ఉన్నారు. కానీ, ఆత్మభిమానంతో గుంభనంగా జీవిత బండిని లాగిస్తుంటారు. నిజానికి చిన్న చితకా నటులకు శాశ్వత ఆర్థిక స్కీమ్ అవసరం ఉంది. నటన పై ఆసక్తితో సినిమా రంగంలోకి వస్తుంటారు. అవకాశాల కోసం చిన్న చిన్న వేషాలు ఒప్పుకుంటారు.ఇక అలాంటి పాత్రలే వస్తుంటాయి. జీవితం గడచిపోతుంది! తీరా వెనక్కి తిరిగి చూసుకుంటే ఏమి ఉండదు. పాకీజా మాదిరిగా వృద్ధాప్యంలో ఆర్థిక ఇబ్బందులు పడుతున్న కళాకారులు చాలా మంది ఉన్నారు.ఇలాంటి వారికి ఆసరాగా ఒక మంచి పథకాన్ని రెండు రాష్ట్ర ప్రభుత్వాలు పెడితే బావుంటుంది. ఎందరో జీవితాలను నిలబెడుతుంది.

# ప్రజా సంక్షేమమే సుపరిపాలనకు తొలి అడుగు - ఎమ్మెల్యే కాగిత





**కృత్తివెన్ను,జూలై 2 (వార్తాప్రభ) :** కృత్తివెన్ను మండలం ఇంతేరు గ్రామంలో కూటమి ప్రభుత్వం ఏడాది పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు తెలియజేసిన పెడన శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాగిత ప్రసాద్ మాట్లాడుతూ గ్రామం లో సమస్యలను అడిగి తెలుసుకుని పూర్తిస్థాయిలో పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు అదేవిదంగా ఆర్థిక పరంగా ఎన్ని సవాళ్లు ఎదురైనప్పటికీ హామీలను అమలు చేస్తూ ప్రజల ఆశీర్వాదాలను పొందుతుంది ని మన కూటమి ప్రభుత్వం. సూపర్ సిక్స్ సంక్షేమ పథకాలు, ప్రజల జీవితాల్లో భద్రత, రాష్ట్రానికి వస్తున్న పెట్టుబడులు, అమరావతి - పోలవరం, అభివృద్ధి కార్యక్రమాలు, కూటమి ప్రభుత్వం పాలన విజయానికి నిదర్శనం అని అన్నారు. అలాగే 204 అన్నా క్యాంటీన్లు, ఏడాదికి మూడు వంట గ్యాస్ సిలిండర్లు, ఎన్టీఆర్ భరోసా పెన్షన్ 4000, ఎంత మంది పిల్లలు ఉంటే అంత మందికి ఫస్ట్ క్లాస్ నుండి ఇంటర్మీడియట్ విద్యార్థులకు తల్లికి వందనం, రోడ్లు గుంతలు పూడిక, భవిష్యత్తు ప్రణాళికలు, భర్త చనిపోయిన వారికి భాగస్వామి భార్యకు 4000, మెగా డీఎస్సీ, నాణ్యమైన కంపెనీల ద్వారా యువతకు భవిష్యత్తు అని ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పెడన నియోజకవర్గ పరిశీలకులు గొట్టిముక్కల రఘురామరాజు మండల అధ్యక్షుడు ఒడుగు తులసిరావు జిల్లా కార్యదర్శి కూనసాని చిన్న మాజీ నీటి సంఘం అధ్యక్షులు ఆంజనేయులు చెన్నకేశవ చేకూరి వెంకట్రావు తమ్ము ఆంజనేయులు ఏడుకొండలు పోతురాజు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, యూనిట్, బూత్ ఇన్చార్జిలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# నూజివీడు కోర్టులో వల్లభనేని వంశీకి బెయిల్ మంజూరు





**నూజివీడు,జూలై 2 (వార్తాప్రభ) :** గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ నూజివీడు కోర్టులో విచారణ నిమిత్తం బుధవారం సాయంత్రం హాజరయ్యారు. సుప్రీం కోర్టులో వల్లభనేని వంశీకి బెయిల్ మంజూరు కావడంతో, గన్నవరం నియోజకవర్గంలో నకిలీ ఇళ్లపట్టాల పంపిణీ, అక్రమ మైనింగ్ కేసుల్లో కూడా వల్లభనేని వంశీకి బెయిల్ నూజివీడు కోర్టులో కూడా బెయిల్ మంజూరు అయ్యింది. ఈ రెండు కేసుల్లో బెయిల్ రావడంతో వల్లభనేని వంశీపై ఉన్న అన్ని కేసులకు బెయిల్ మంజూరు అయినట్లు అయ్యింది. వంశీకి గన్నవరం నియోజకవర్గం నుండి ఎవ్వరూ ష్యూరిటీ ఇచ్చేందుకు ముందుకు రాకపోవడంతో, ష్యూరిటీ ఇచ్చిన నూజివీడు మండలం మీర్జాపురం, పల్లెర్లమూడి గ్రామాలకు చెందిన ఇద్దరు వ్యక్తులు బెయిల్ ష్యూరిటీ ఇచ్చేందుకు ముందుకు వచ్చారు. వల్లభనేని వంశీని కలిసేందుకు కోర్టు వద్దకు వైసీపీ నాయకులు, కార్యకర్తలు భారీగా చేరుకున్నారు. జై వంశీ అంటూ నినాదాలు చేసి, తమ హర్షం వ్యక్తం చేశారు. కోర్టు నుండి బయటకు వచ్చిన అనంతరం మీడియాతో మాట్లాడకుండానే తన నివాసానికి వల్లభనేని వంశీ వెళ్ళిపోయారు.

# శక్తి సదన్ ను సందర్శించనున్న రాష్ట్ర మహిళా కమిషన్ చైర్మన్ రాయపాటి శైలజ

**హనుమాన్ జంక్షన్,జూలై 2 (వార్తాప్రభ) :** రాష్ట్ర మహిళా కమిషన్ చైర్మన్ డాక్టర్ రాయపాటి శైలజ 3వ తేదీ గురువారం ఉదయం 11 గంటలకు కృష్ణా జిల్లా గన్నవరం నియోజకవర్గం హనుమాన్ జంక్షన్ చేరుకుంటారు. అనంతరం గుడివాడ రోడ్ లో ఉన్న శక్తి సదన్ ( ప్రజ్వల హెూం ) ను సందర్శిస్తారు.ఉదయం 11:30కు హనుమాన్ జంక్షన్ నుండి బయలుదేరి ఏలూరు జిల్లా ముసునూరు వెళ్తారు. స్థానిక గురుకుల పాఠశాలను పరిశీలిస్తారు. భోజన అనంతరం మధ్యాహ్నం ఒంటిగంటకు ముసునూరు నుంచి బయలుదేరి ఏలూరు చేరుకుని ప్రభుత్వ ఆసుపత్రిలో ఉన్న వన్ స్టాప్ సెంటర్ ను సందర్శిస్తారు. అనంతరం వర్కింగ్ ఉమెన్స్ హాస్టల్ ను సందర్శిస్తారు. మధ్యాహ్నం 3:30 కు దెందులూరు చేరుకుని బాలసదనం సందర్శిస్తారు. అనంతరం సాయంత్రం 4:30కు దెందులూరు నుండి బయలుదేరి అమరావతి వెళ్తారు.

# రైతులు ఎలుకల నిర్మూలనపై దృష్టి సారించాలి



**చల్లపల్లి/అవనిగడ్డ,జూలై 2 (వార్తాప్రభ) :** వారి నారుమడుల దేశంలోనే ఎలుకల ఉధృతి అధికంగా ఉన్నందున వెంటనే రైతులు సరైన యాజ మాన్య పద్ధతులు అవలంబించి నారుమడులను సంరక్షించుకోవాలని మండల వ్యవసాయ అధికారి కె.మురళీకృష్ణ సూచించారు.బుధవారం మండల పరిధిలోని ఆముదార్లంక, నిమ్మగడ్డ గ్రామాలలో పొలం పిలు స్తోంది కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా వారి నారుమళ్లు పరిశీలించి ఎలుకల ఉధృతి అధికంగా ఉన్నట్లు గుర్తించారు. బ్రోమోడయాలోన్ మందును విషపు ఎరులుగా తయారు చేసి 10గ్రా ముల చొప్పున పొట్లాలు కట్టి పొలం గట్ల వెంబడి చల్లడంతో పాటు గట్లపై గడ్డిని తొలగించి శుభ్రం చేసుకోవడం ద్వారా భవిష్యత్తులో ఎలుకల నివారణకు ఖర్చు తగ్గుతోందన్నారు . నారుమడి వద్ద వి ఆకారంలో 2,-3 పక్షి స్థావరాలు ఏర్పాటు చేయడం వలన ఎలుకల ఉధృతి తగ్గుతుందన్నారు.ఘంటసాల కెవికే శాస్త్రవేత్త డాక్టర్ సుధారాణి , డాక్టర్ రేవతి యాజమాన్య పద్ధతులుపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో విఎఎ సాయిచందు , పలువురు రైతులు పాల్గొన్నారు.

# సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమానికి మంచి స్పందన

- సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో నూజివీడు మండలం సీతారామపురం గ్రామంలో పాల్గొని ఇంటింటి గృహ సందర్శన చేసి ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను వివరించి వారి సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులకు పరిష్కారానికి ఆదేశాలు ఇచ్చిన మంత్రి కొలుసు పార్థసారధి





**నూజివీడు,జూలై 2 (వార్తాప్రభ) :** ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం ఎంతో బాధ్యతతో ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తున్నదని రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వము ఏర్పడి సంవత్సరం పూర్తయిన సందర్భంగా "సుపరిపాలనలో తొలి అడుగు" కార్యక్రమంలో భాగంగా ప్రజా ప్రతినిధులు, అధికారులతో కలిసి రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి బుధవారం నూజివీడు నియోజకవర్గం నూజివీడు మండలం సీతారామపురం గ్రామంలో పాల్గొని ఇంటింటినీ సందర్శించి వారితో ఆప్యాయంగా మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న పలు సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు వివరించి వారికి ప్రభుత్వం నుండి అందుతున్న లబ్ది వివరాలను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలోని పలువురు ప్రజలు కూటమి ప్రభుత్వం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నారని, ఇది బాధ్యత కలిగిన మంచి ప్రభుత్వం అని మంత్రికి తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం పూర్తయిన సందర్భంగా సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమానికి ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తోందని తెలిపారు. సుపరిపాలన తొలి అడుగు పేరుతో ప్రతి పల్లెలోనూ కూడా రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధించి ఎమ్మెల్యేలు, మంత్రులు ప్రతి పల్లెల్లో తిరుగుతుంటే అద్భుతమైన స్పందన ప్రజల నుండి వస్తోందని ఎక్కడికి వెళ్లినా కూడా ప్రజలు ఇది మా ప్రభుత్వం సుపరిపాలన అందించే మంచి ప్రభుత్వము వారి ఆశలు, ఆకాంక్షలు తీర్చే ప్రభుత్వమని ప్రజలు సంతోషంగా చెప్పుతున్నారని తెలిపారు. గతంలో అరాచక పాలన ప్రభుత్వం ఉన్నదని, ప్రజలను అనేక విధాలుగా భయభ్రాంతులను గురి చేశారని తెలిపారు. సంక్షేమం అంటే అన్ని పథకాలు ఆపేసి నాలుగు పథకాలు అమలు చేయడం కాదు, సంక్షేమం ఇస్తూ అన్ని పథకాలు అమలు చేయడం నాయకుని లక్ష్యమని,రూ .3 వేలు ఇస్తున్న పెన్షన్ పెద్ద ఎత్తున రూ.4 వేలకు పెంచి పెన్షన్ ఇవ్వడం జరుగుతోందన్నారు. గత ప్రభుత్వం 45 లక్షల మందికి అమ్మఒడి వేస్తే ప్రస్తుత కూటమి ప్రభుత్వం తల్లికి వందనం పేరుతో 67 లక్షల మంది పిల్లలకు రూ.10 వేల కోట్లు ఇవ్వడం జరిగింది. దీపం పథకం, అన్నా క్యాంటీన్లు ప్రారంభించామన్నారు. తాము బాధ్యతతో ప్రజల కోసం పని చేస్తున్నామనీ, ఇంకా చేయలసింది ఎంతో ఉందన్నారు. సీతారామపురం గ్రామానికి సుపారిపాలతో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొనటానికి చేరుకున్న మంత్రికి గ్రామస్థులు ఘన స్వాగతం పలికారు. మంత్రి ఇంటికి ఇంటికి వెళ్లి కూటమి ప్రభుత్వము అందజేసే సంక్షేమ పథకాలు సక్రమంగా అందుతున్నాయా అని, ఇంకా ఏమైనా సమస్యలు ఉన్నాయా అని ప్రజలను అడిగి తెలుసుకొని, వారు చెప్పే సమస్యలు వింటూ వారు అందజేసిన సమస్యల అర్జీలను తీసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# తిరుపతమ్మ అమ్మవారికి ఆషాడ మాసం సారె సమర్పణ





**పెనుగంచిప్రోలు,జూలై 2 (వార్తాప్రభ) :** ఆషాడ మాసం వచ్చిందంటే చాలు అమ్మవార్ల ఆలయాల్లో భక్తుల సందడి నెలకొంటుంది. తమ గ్రామ దేవతలకు పూజాది కార్యక్రమాలను నిర్వహిస్తారు. ఘనంగా ఉత్సవాలను జరుపుతారు. అంతేకాదు పెనుగంచిప్రోలు గ్రామంలో ప్రముఖ పుణ్యక్షేత్రంగా వెలుగొందుతూ కొలిచిన వారికి కొంగు బంగారంగా విరాజిల్లుతున్న శ్రీ తిరుపతమ్మ అమ్మవారికి ఆషాఢమాసం ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. అమ్మవారికి మహిళా భక్తులు సారె సమర్పించి తమ మొక్కలు చెల్లించుకుంటున్నారు. పెనుగంచిప్రోలులో రంగుల మండపం నుండి తిరుపతమ్మ దేవస్థానం వరకు మేళ్ల తాలాల్లు మంగళ వాయిద్యాల తో బుధవారం సారెతో ఊరేగింపు నిర్వహించారు. ఆ తర్వాత ఆలయానికి చేరుకుని.. వేద పండితుల మంత్రోచరణల మధ్య అమ్మవారితోపాటు.. సహ దేవతలకు కూడా సారె అత్యంత భక్తి శ్రద్దలతో సారె అందజేశారు. అమ్మవారికి ఆషాఢం సారె సమర్పించడానికి భారీగా మహిళా భక్తులు తరలివస్తున్నారు. చీర, పసుపు, కుంకుమ, గాజులు సమ్పరిస్తున్నారు. తిరుపతమ్మ అమ్మవారికి సారె సమర్పించేందుకు వచ్చిన మహిళ భక్తులకు ఆలయ కార్య నిర్వహణ అధికారి కిషోర్ కుమార్,ఈ ఈ రమాదేవి,భక్తులకు స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించారు,అనంతరం సారే సమర్పించిన భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు.

# ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం : యార్లగడ్డ





**గన్నవరం,జూలై 2 (వార్తాప్రభ) :** ప్రజా సంక్షేమం లక్ష్యంగా తమ ప్రభుత్వం ముందుకు సాగుతుందని ప్రభుత్వ విప్ గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్ తెలిపారు. నియోజకవర్గం కేంద్రమైన గన్నవరం గౌడపేటలో బుధవారం ఉదయం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా గౌడపేట లో పర్యటించిన యార్లగడ్డ ఇంటింటికి తిరుగుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత సంవత్సర కాలంలో చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ప్రజలకు సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. ప్రజల సమస్యలు తెలుసుకుని వాటిని పరిష్కరించాలని అధికారులు ఆదేశించారు. ఈ సందర్భంగా వెంకట్రావు మాట్లాడుతూ తమ ప్రభుత్వం అధికారం చేపట్టిన వెంటనే రాష్ట్రంలో అధ్వాన్నంగా ఉన్న రహదారుల పై గుంటలు పుడ్చే కార్యక్రమాన్ని చేపట్టినట్లు చెప్పారు. ఈ సంవత్సరకాలంలో రాష్ట్ర వ్యాప్తంగా రూ.12 వేల కోట్లు ఖర్చు చేసి 20వేల కిలోమీటర్ల రోడ్లను బాగు చేసినట్లు చెప్పారు. గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన చెత్త పన్నును రద్దుచేసి ప్రజలకు పోరాట కలిగించిన సంగతి గుర్తు చేశారు. 8.50 లక్షల మంది రైతుల వద్ద ధాన్యాన్ని కొనుగోలు చేసి రూ. 13.5 వేల కోట్లు చెల్లించామన్నారు. రైతుల సంక్షేమం కోసం అన్నదాత సుఖీభవ పథకాన్ని ఈ నెలలోనే అమలు చేస్తామన్నారు. వచ్చే నెల నుంచి రాష్ట్రవ్యాప్తంగా మహిళలకు ఆర్టీసీ బస్సులు ఉచిత ప్రయాణం కల్పిస్తున్నట్లు చెప్పారు. రాష్ట్ర ప్రజల శ్రేయస్ కోసం అహర్నిశలు శ్రమిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కు ప్రజలు అండగా నిలవాలని పిలుపునిచ్చారు. ముందుగా పాత గన్నవరం లోని శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ ఆలయంలో యార్లగడ్డ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు గూడపాటి తులసి మోహన్, టిడిపి టౌన్ పార్టీ ప్రసిడెంట్ జస్తి శ్రీధర్, బి ఎలా ఏ లు మోదుగుముడి వేణు, మోదుగుముడి సత్యనారాయణ, యూనిట్ ఇన్ ఛార్జ్ పల్లగాని కోటి, ఆళ్ల గోపాలకృష్ణ, మేడేపల్లి రామ, బోడపాటి రవి, కొమ్మరాజు సుధీర్, దయ్యాల రాజేశ్వరరావు, గొడ్డళ్ళ చిన్న రామారావు, అల్లా గోపాల కృష్ణ, పడమటి రంగారావు, పొదిలి లలిత, మూల్పూరి సాయి కళ్యాణి పరుచూరి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada .krishna Dist. AP. and Published from # 34-2-74, Bellapu Shobhanadri Street, Kasthuribaipeta, Vijayawada. Krishna Dt. AP Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188